RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY నిజం మా విజన్ 18వ వసంతంలోకి

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:74 SUNDAY ,AUGUST 23,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :74 ఆదివారం, ఆగష్టు 23, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI



## లండన్‌లో సీఎం రేవంత్‌రెడ్డితో

# లివర్‌పూల్ ప్రతినిధుల భేటీ

### లండన్ ఇంపీరియల్ కాలేజీతో తెలంగాణ భాగస్వామ్యంపై చర్చలు

హైదరాబాద్‌లో ప్రపంచ అత్యుత్తమ విద్యా సంస్థలకు ఉన్న అవకాశాలను వివరించి, ప్రపంచస్థాయి విజ్ఞాన కేంద్రంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యంలో భాగస్వాములు కావాలని కేంబ్రిడ్జ్ ప్రతినిధులను ఆహ్వానించారు.

తెలంగాణ పత్రిక : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లండన్‌లో పర్యటిస్తున్నారు. లండన్‌లో పలువురు ప్రతినిధులతో సీఎం భేటీ అవుతున్నారు. ఈ మేరకు 2లో..

# రోడ్లు, బ్రిడ్జి పనుల వేగం పెంచాలి



తెలంగాణ పత్రిక :రాష్ట్రంలో సీఆర్ఐఎఫ్ రోడ్లు, సేతుబంధన్, రైలు ఓవర్ బ్రిడ్జ్ పనుల్లో వేగం పెంచాలని ఉన్నతాధికారులను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశించారు. శనివారం సచివాలయంలో రోడ్లు, భవనాల శాఖ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఉమ్మడి జిల్లాల్లో నియోజకవర్గాల వారీగా పనుల పురోగతి మరింత మెరుగుపడాల్సి ఉందన్నారు. ఇప్పటి వరకు 3,918 కి.మీ రోడ్లకు రూ.5,159 కోట్లతో మిగతా2లో

# సీఎం అమెరికా పర్యటనను రద్దు

## రాజకీయ కక్షే..!

- తెలంగాణ యువత భవిష్యత్తుతో రాజకీయాలా?
- హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి జ్ఞాన--నైపుణ్య
- కేంద్రంగా తీర్చిదిద్దే ప్రయత్నాలను అడ్డుకోవడం తగదు
- రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రం--రాష్ట్రాలు కలసి పనిచేయాలి
- సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

12





## హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి విజ్ఞాన కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా అడుగులు

తెలంగాణ పత్రిక:తెలంగాణలో విద్య, పరిశోధన, ఆవిష్కరణలు, స్టార్టప్ రంగాలను మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధులు కేంబ్రిడ్జ్ యూనివర్సిటీకి చెందిన విద్యావేత్తలు, ప్రతినిధులతో సమావేశమై పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా విద్య, పరిశోధన రంగాల్లో పరస్పర సహకారం, అంతర్జాతీయ స్థాయి విద్యా కార్యక్రమాలను హైదరాబాద్‌లో నిర్వహించడం, సంయుక్త పరిశోధనలకు అవకాశాలు కల్పించడం వంటి అంశాలపై చర్చ మిగతా2లో

# గచ్చిబౌలిలో కూలిన భవనం



## ఇద్దరి దుర్మరణం

- గచ్చిబౌలి అంజయ్య నగర్‌లో కూలిన నిర్మాణంలో ఉన్న భవనం
- ప్రమాదంలో మధ్యప్రదేశ్‌కు చెందిన ఇద్దరు కార్మికులు మృతి
- అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మిస్తున్నట్టు గుర్తింపు
- క్షేత్రస్థాయి అధికారులకు ముడుపులిచ్చారంటూ స్థానికుల ఆరోపణలు

2



## గచ్చిబౌలి విషాదం..

గచ్చిబౌలిలో ఏడంతస్తుల భవనం కూలి ఇద్దరి మృతి

ఘటనా స్థలాన్ని పరిశీలించిన కమిషనర్ రంగనాథ్

అంజయ్యనగర్‌లోని అక్రమ కట్టడాలన్నింటినీ కూల్చేస్తామని ప్రకటన

## అక్రమ భవనాలన్నీ కూల్చేస్తాం

హైదరాబాద్ గచ్చిబౌలిలోని అంజయ్య నగర్‌లో ఏడంతస్తుల భవనం కుప్పకూలిన ఘటన తీవ్ర కలకలం రేపింది. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన నేపథ్యంలో 'హైడ్రా' కమిషనర్ రంగనాథ్ శనివారం ఘటనా స్థలాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు.

## సైబర్ నేరాలకు అడ్డుకట్టు సిమ్ కార్డుల జారీపై కేంద్రం కఠిన నిబంధనలు..



2

## బాడీ బిల్డింగ్ పేరిట అక్రమంగా స్టెరాయిడ్స్ విక్రయం నలుగురు నిందితుల అరెస్ట్






## మేడిగడ్డ 7వ బ్లాక్‌లో కాంక్రీట్ నాణ్యత డొల్ల

- పియర్ 19లో అత్యధికంగా 73.3 శాతం నాణ్యత లోపాలు ఉన్నట్లు వెల్లడి
- కుంగిపోయిన బ్లాక్ పునరుద్ధరణకు మరిన్ని పరీక్షలు చేయాలని సిఫార్సు
- అన్నారం, సుందిళ్ల బ్యారేజీల కాంక్రీట్ నాణ్యత బాగుందని నివేదికలో స్పష్టీకరణ

2

కాళేశ్వరం ప్రాజెక్టులో అత్యంత కీలకమైన మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణ నాణ్యతపై మరో విస్మయకర అంశం వెలుగులోకి వచ్చింది.



## రామగుండం ఎరువుల కర్మాగారం మూసివేతపై కేంద్రం జోక్యం చేసుకోవాలి

తెలంగాణ పత్రిక : రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సీఎల్) షట్‌డౌన్‌పై తక్షణమే జోక్యం చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. దీని వల్ల సుమారు 10 రోజుల మిగతా2లో

# తల్లిదండ్రులకు బిగ్ అలర్ట్..!

### 4 ఏళ్లలోపు పిల్లలకు ఈ మందులు వద్దు! కేంద్రం వార్నింగ్..!

## నిపుణుల సిఫార్సులతో నిర్ణయం!

తెలంగాణ పత్రిక ప్రతినిధి: చిన్నారుల ఆరోగ్యం, భద్రత దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నాలుగేళ్లలోపు పిల్లలకు క్లోర్‌ఫెనిరమైన్ మాలియేట్, ఫినైల్‌ఫ్రైన్ హైడ్రోక్లోరైడ్ కలిగిన ఫిక్స్డ్ మందులను వాడకూడదని స్పష్టం చేసింది. ఈ డ్రగ్ కాంబినేషన్ ప్రమాదకరమని నిపుణుల కమిటీ మిగతా2లో






## ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరుపై మంత్రి దామోదర్ రాజనర్సింహ కీలక సమీక్ష

హైదరాబాద్, ఆగస్టు 22: ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరుపై మంత్రి దామోదర్ రాజనర్సింహ కీలక సమీక్షంచారు. తెలంగాణలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలను మరింత మెరుగుపరచడం, ప్రజలకు నాణ్యమైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవడంపై ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సమీక్ష నిర్వహించారు. వెంగల్‌రావు నగర్‌లోని IIHFWలో అన్ని జిల్లాల డీసీహెచ్‌ఎస్‌లతో మంత్రి సమావేశమయ్యారు. డైరెక్టరేట్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరు మిగతా2లో

# లండన్‌లో సీఎం రేవంత్‌రెడ్డితో లివర్‌పూల్ ప్రతినిధుల భేటీ

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లండన్‌లో పర్యటిస్తున్నారు. లండన్‌లో పలువురు ప్రతినిధులతో సీఎం భేటీ అవుతున్నారు. ఈ మేరకు తెలంగాణ అభివృద్ధిపై చర్చిస్తున్నారు. శనివారం లండన్‌లో సీఎం రేవంత్‌రెడ్డితో లివర్‌పూల్ సిటీ డెవలప్‌మెంట్, ఫుట్‌బాల్ క్లబ్ ప్రతినిధులు సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై సీఎంతో లివర్‌పూల్ ప్రతినిధులు చర్చించారు. తెలంగాణతో వ్యూహాత్మక భాగస్వామ్యానికి లివర్‌పూల్ ప్రతినిధులు ఆసక్తి చూపిస్తున్నారు. లైఫ్ సైన్సెస్, టెక్నాలజీ, క్రీడలు, క్రియేటివ్ ఎకానమీపై భాగస్వామ్యం చేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే హైదరాబాద్‌కు లివర్‌పూల్ ప్రతినిధుల బృందం అక్టోబర్‌లో రానుంది. హైదరాబాద్ పర్యటనలో లివర్‌పూల్ భాగస్వామ్యంపై అధికారిక ఒప్పందానికి సన్నాహాలు చేస్తున్నారు. లండన్ ఇంపీరియల్ కాలేజీతో తెలంగాణ భాగస్వామ్యంపై చర్చలు జరిగాయని సీఎం సలహాదారు కె. రామకృష్ణారావు తెలిపారు. ఇంపీరియల్ కాలేజీని సందర్శించామని అన్నారు. ఆ కాలేజీ ప్రతినిధులతో విద్యా సహకార అవకాశాలపై ఈ సమావేశంలో చర్చించామని వెల్లడించారు. తెలంగాణలో షార్ట్‌టర్మ్, ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ కోర్సులపై పరిశీలిస్తున్నామని అన్నారు. పరిశోధన, విద్యార్థులు – అధ్యాపకుల మార్పిడిపై ఇంపీరియల్ ఆసక్తి చూపిస్తోందని వివరించారు. ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు ఇంపీరియల్ ప్రతినిధులకు ఆహ్వానించామని రామకృష్ణారావు చెప్పారు. డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ జరుగుతుందని తెలిపారు. గాజువీ, బిజినెస్ విద్యలో ప్రపంచ ప్రఖ్యాత సంస్థగా ఇంపీరియల్ కాలేజ్‌కి పేరొందని వెల్లడించారు. అంతర్జాతీయ విద్యా కేంద్రంగా తెలంగాణ అభివృద్ధికి భాగస్వామ్య చర్చలు జరిగాయని వివరించారు. హైదరాబాద్‌లో అంతర్జాతీయ విద్యా కార్యక్రమాలకు కొత్త అవకాశాలు కల్పిస్తున్నట్లు రామకృష్ణారావు పేర్కొన్నారు.

## గచ్చిబౌలిలో కూలిన భవనం..

హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో శనివారం విషాదం చోటుచేసుకుంది. అంజయ్య నగర్‌లో నిర్మాణంలో ఉన్న ఓ ఏడంతస్తుల భవనం ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో ఇద్దరు కార్మికులు అక్కడికక్కడే మృతి చెందగా, మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. మాదాపూర్ సర్కిల్ పరిధిలోని అంజయ్య నగర్‌లో ఈ ప్రమాదం సంభవించింది. మృతులను మధ్యప్రదేశ్‌కు చెందిన మోపత్, ఉమేష్‌గా గుర్తించారు. తీవ్రంగా గాయపడిన రమణారెడ్డిని చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందిన వెంటనే హైడ్రా, డీఆర్‌ఎఫ్ బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. 'విక్టిమ్ లొకేషన్ సిస్టమ్' సహాయంతో శిథిలాల నుంచి రెండు మృతదేహాలను వెలికితీసి పోలీసులకు అప్పగించినట్లు ప్రాంతీయ అగ్నిమాపక అధికారి సుధాకర్ రావు తెలిపారు. ప్రమాద సమయంలో భవనంలోకి ఇద్దరు కార్మికులు వెళ్లారని స్థానికులు చెప్పడంతో, శిథిలాల కింద మరెవరైనా చిక్కుకున్నారా అనే కోణంలో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. కేవలం 50 గజాల స్థలంలో ఎలాంటి అనుమతులు లేకుండా ఈ భవనాన్ని అక్రమంగా నిర్మిస్తున్నట్లు అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన ఈ నిర్మాణంపై జీహెచ్‌ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు గతంలోనే నోటీసులు జారీ చేశారు. అయినప్పటికీ, భవన యజమాని ఖాజా క్షేత్రస్థాయి అధికారులకు ముడుపులు చెల్లించి పనులు కొనసాగించారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ భవనం పక్కనే ఉన్న వైట్ ఫీల్డ్ అపార్ట్‌మెంట్‌పైకి ఒరిగి కూలిపోవడంతో ఆ కట్టడం కూడా పాక్షికంగా దెబ్బతింది. ఈ అక్రమ నిర్మాణంపై పొరుగున ఉన్న అపార్ట్‌మెంట్ వాసులు పలుమార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండేళ్ల క్రితం ఇదే ప్రాంతంలో ఓ ఐదంతస్తుల భవనం ఇలాగే ప్రమాదకరంగా ఒరిగిపోయిన ఉదంతాన్ని స్థానికులు ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నారు.

## అక్రమ భవనాలన్నీ కూల్చేస్తాం



హైదరాబాద్ గచ్చిబౌలిలోని అంజయ్య నగర్‌లో ఏడంతస్తుల భవనం కుప్పకూలిన ఘటన తీవ్ర కలకలం రేపింది. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన నేపథ్యంలో 'హైడ్రా' కమిషనర్ రంగనాథ్ శనివారం ఘటనా స్థలాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన అక్రమ కట్టడాలన్నింటినీ నిర్దాక్షిణ్యంగా కూల్చివేస్తామని హెచ్చరించారు. కేవలం 50 గజాల స్వల్ప విస్తీర్ణంలో నిబంధనలకు విరుద్ధంగా ఏడంతస్తుల భవనాన్ని నిర్మించడమే కాకుండా, దానిపై అదనంగా పెంట్‌హౌస్‌ను కూడా నిర్మించడం వల్లే ఈ ప్రమాదం సంభవించిందని అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. బిల్డర్ సాజిద్ నిర్మించే భవనాలన్నీ అత్యంత నాసిరకంగా ఉంటాయని స్థానికులు ఆరోపిస్తున్నట్లు కమిషనర్ ఈ సందర్భంగా వెల్లడించారు. అంజయ్య నగర్ ప్రాంతంలో ఇటువంటి అక్రమ నిర్మాణాలు అనేకం ఉన్నాయని, కనీసం సెట్‌బ్యాక్‌లు కూడా పాటించకుండా బహుళ అంతస్తుల భవనాలను నిర్మించారని రంగనాథ్ పేర్కొన్నారు. నాలాలను ఆక్రమించి ఇష్టారాజ్యంగా కట్టడాలు చేపట్టారని, వీటిలో అధిక శాతం ప్రస్తుతం హాస్టళ్లుగా కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. ప్రమాదకరంగా ఉన్న ఆయా భవనాలను యజమానులు వెంటనే ఖాళీ చేయాలని ఆయన ఆదేశించారు. త్వరలోనే ఈ ప్రాంతంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన అన్ని భవనాలను కూల్చివేస్తామని కమిషనర్ స్పష్టం చేశారు.

## హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి విజ్ఞాన కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా అడుగులు

ముఖ్యంగా విద్య, పరిశోధన రంగాల్లో పరస్పర సహకారం, అంతర్జాతీయ స్థాయి విద్యా కార్యక్రమాలను హైదరాబాద్‌లో నిర్వహించడం, సంయుక్త పరిశోధనలకు అవకాశాలు కల్పించడం వంటి అంశాలపై చర్చ జరిగింది. హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి విజ్ఞాన, పరిశోధన, ఆవిష్కరణల కేంద్రంగా తీర్చిదిద్దాలన్న తెలంగాణ ప్రభుత్వ లక్ష్యాలను ప్రతినిధులు కేంబ్రిడ్జ్ బృందం దృష్టికి తీసుకెళ్లారు. హైదరాబాద్‌లో విద్యా కార్యక్రమాలు నిర్వహించేందుకు కేంబ్రిడ్జ్ ఆసక్తి చూపినట్లు తెలుస్తోంది. తెలంగాణలో ఉన్న మానవ వనరులు, సాంకేతిక సామర్థ్యాలు, పరిశ్రమలు, స్టార్టప్ పర్యావరణ వ్యవస్థపై కూడా సమావేశంలో వివరించారు. అదేవిధంగా సంయుక్త పరిశోధనా ప్రాజెక్టులు, ఇంక్యుబేషన్ కార్యక్రమాలు, స్టార్టప్‌ల అభివృద్ధి, యువ పారిశ్రామికవేత్తలకు మార్గదర్శకత్వం, అంతర్జాతీయ స్థాయి అవకాశాలు కల్పించడం వంటి అంశాలపై ఇరుపక్షాలు చర్చించాయి. తెలంగాణ యువతలో ఉన్న ప్రతిభను ప్రపంచస్థాయి వేదికలకు తీసుకెళ్లేందుకు కేంబ్రిడ్జ్ సహకారం అందించడంపై సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. తెలంగాణలో విద్య, పరిశోధన, ఆవిష్కరణలకు ఉన్న అవకాశాలపై కేంబ్రిడ్జ్ విద్యావేత్తలు సానుకూల అభిప్రాయం వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, భాగస్వామ్యాన్ని ఆచరణలోకి తీసుకురావాలని ఇరుపక్షాలు అంగీకరించాయి. ఈ భాగస్వామ్యం ద్వారా హైదరాబాద్‌ను అంతర్జాతీయ విద్యా, పరిశోధన, స్టార్టప్ హబ్‌గా అభివృద్ధి చేయడంతో పాటు తెలంగాణ యువతకు ప్రపంచస్థాయి అవకాశాలు మరింత అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది.

## బాడీ బిల్డింగ్ పేరిట అక్రమంగా స్టెరాయిడ్స్ విక్రయం నలుగురు నిందితుల అరెస్ట్

తెలంగాణ పత్రిక ప్రతినిధి:




హైదరాబాద్‌లో బాడీ బిల్డింగ్ పేరిట యువతకు అక్రమంగా స్టెరాయిడ్ ఇంజెక్షన్లు, టాబ్లెట్లు విక్రయిస్తున్న నలుగురు నిందితులను టాస్క్ ఫోర్స్ మరియు గోషామహల్ పోలీసులు అరెస్ట్ చేశారు. మీరట్ నుంచి కొరియర్ ద్వారా ఒక్కో వైల్ ను 160 లతో కొనుగోలు చేసి, ఇక్కడ యువతకు 900 చొప్పున విక్రయిస్తున్నట్లు విచారణలో తేలింది. నిందితుల నుంచి 50 వైల్స్ ఇంజెక్షన్లు, 1,85,000 విలువైన టాబ్లెట్లను స్వాధీనం చేసుకుని గోషామహల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.

## రోడ్లు, బ్రిడ్జి పనుల వేగం పెంచాలి

ఉమ్మడి జిల్లాల్లో నియోజకవర్గాల వారీగా పనుల పురోగతి మరింత మెరుగుపడాల్సి ఉందన్నారు. ఇప్పటి వరకు 3,918 కి.మీ రోడ్లకు రూ. 5,159 కోట్లతో 316 పనులు మంజూరు అయ్యాయని వివరించారు. 2025-26లో రూ. 868 కోట్లతో 422.36 కి.మీ రోడ్ల పనులు చేపట్టామని తెలిపారు. హై లెవెల్ బ్రిడ్జిలు, ROB పనులు నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. మిర్యాలగూడ, నంది పహాడ్ బ్రిడ్జి పనులు వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. నార్కట్‌పల్లి బ్రిడ్జి పనుల పురోగతిపై ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి సంతృప్తి వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో మరింత కష్టపడి పని చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. 2026, డిసెంబర్ నాటికి సచివాలయంలో సోలార్ కార్ పార్కింగ్ పనులు పూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. రూ. 26.81 కోట్ల అంచనా వ్యయంతో సోలార్ కార్ పార్కింగ్ పనులు చేపడుతున్నట్లు చెప్పారు. సోలార్ పార్కింగ్‌తో సచివాలయానికి 90 వేల యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుందని వివరించారు. దీంతో నెల వారీ విద్యుత్ బిల్లులో 16 శాతం ఆదా అవుతుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడించారు.

---

## ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరుపై మంత్రి దామోదర్ రాజనర్సింహ కీలక సమీక్ష

డైరెక్టరేట్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరుపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రుల్లో అందుతున్న వైద్య సేవలు, రోగులకు ఎదురవుతున్న ఇబ్బందులు, సిబ్బంది పనితీరు, ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న మౌలిక వసతులపై వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగికీ మెరుగైన వైద్యం అందేలా వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించినట్లు సమాచారం. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతులను బలోపేతం చేయడం, అవసరమైన వైద్య పరికరాలు, సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడటం, వైద్య సేవల నాణ్యతను పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో చర్చించారు. జిల్లాల వారీగా ఆసుపత్రుల పరిస్థితి, అవసరాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ప్రభుత్వ వైద్యంపై మరింత నమ్మకం కలిగేలా ఆసుపత్రుల్లో మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. సమావేశంలో ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టినా జడ్ చొంగ్తుతో పాటు పలువురు ఉన్నతాధికారులు, అన్ని జిల్లాల డీసీహెచ్‌ఎస్‌లు పాల్గొన్నారు.

## రామగుండం ఎరువుల కర్మాగారం మూసివేతపై కేంద్రం జోక్యం చేసుకోవాలి

రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్‌ఎఫ్‌సీఎల్) షట్‌డౌన్‌పై తక్షణమే జోక్యం చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. దీని వల్ల సుమారు 10 రోజుల పాటు యూరియా ఉత్పత్తికి అంతరాయం ఏర్పడుతుందన్నారు. ఖరీఫ్ సీజన్‌లో యూరియా డిమాండ్ అధికంగా ఉన్న వేళ ఈ షట్‌డౌన్ ఆందోళనకరమని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డాకు మంత్రి తుమ్మల లేఖ రాశారు. గత ఖరీఫ్ సీజన్‌లో112 రోజుల పాటు ఆర్‌ఎఫ్‌సీఎల్‌లో యూరియా ఉత్పత్తి నిలిపి వేశారని గుర్తు చేశారు. ఈ సంస్థ తరచూ షట్‌డౌన్ కారణంగా రాష్ట్రంలో యూరియా సరఫరాలో అంతరాయం ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎఫ్‌ఎఫ్‌ఎస్ ద్వారా రైతులకు యూరియా అందించడంలో ఆర్‌ఎఫ్‌సీఎల్ కీలకమని ఆ లేఖలో స్పష్టం చేశారు. ప్రస్తుతం షట్‌డౌన్‌ను త్వరగా ముగించి యూరియా ఉత్పత్తిని పునరుద్ధరించాలని ఈ సందర్భంగా కేంద్రాన్ని ఆయన కోరారు. ఆర్‌ఎఫ్‌సీఎల్ లోటును ఇతర దేశీయ ప్లాంట్లు, దిగుమతుల ద్వారా భర్తీ చేయాలని కేంద్రానికి ఆయన విన్నవించారు. రైతులకు ఇబ్బంది లేకుండా ముందస్తుగా తగినంత యూరియా నిల్వలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. ఆగస్టు 22 నుంచి రామగుండం ఎరువుల కర్మాగారాన్ని షట్‌డౌన్ చేసిన సంగతి తెలిసిందే.

# మేడిగడ్డ 7వ బ్లాక్‌లో కాంక్రీట్ నాణ్యత డొల్ల..

కాళేశ్వరం ప్రాజెక్టులో అత్యంత కీలకమైన మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణ నాణ్యతపై మరో విస్మయకర అంశం వెలుగులోకి వచ్చింది. రెండేళ్ల క్రితం కుంగిపోయిన బ్యారేజీలోని 7వ బ్లాక్‌లో కాంక్రీట్ నాణ్యత అత్యంత పేలవంగా ఉన్నట్లు పుణేకు చెందిన సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ (సీడబ్ల్యూపీఆర్‌ఎస్) తన నివేదికలో స్పష్టం చేసింది. బ్యారేజీ పునరుద్ధరణ పనుల అంచనాలో భాగంగా నిర్వహించిన వివిధ పరీక్షల్లో ఈ చేదు నిజం వెల్లడైంది. సీడబ్ల్యూపీఆర్‌ఎస్ నిర్వహించిన అల్ట్రాసోనిక్ పల్స్ వెలాసిటీ, రీబౌండ్ హ్యామర్ పరీక్షల్లో 7వ బ్లాక్‌లోని 16 నుంచి 21వ సంఖ్య గల పియర్‌లలో కాంక్రీట్ నాణ్యత అత్యంత తక్కువగా లేదా అనుమానాస్పదంగా ఉన్నట్లు తేలింది. ముఖ్యంగా పియర్-19లో గరిష్ఠంగా 73.3 శాతం, పియర్-18లో 65.5 శాతం, పియర్-20లో 61.1 శాతం మేర నాణ్యత లోపాలు ఉన్నట్లు నివేదిక పేర్కొంది. నిర్మాణంలో నాణ్యత లోపించడం, నీటి ప్రవాహ ఉద్ధృతికి కాంక్రీట్‌లో ఖాళీలు ఏర్పడటమే 2023లో ఈ బ్లాక్ కుంగిపోవడానికి ప్రధాన కారణమై ఉండవచ్చని నిపుణులు అభిప్రా యపడ్డారు. ఈ నేపథ్యంలో, 7వ బ్లాక్ పునరుద్ధరణకు సంబంధించి మరిన్ని లోతైన పరిశీలనలు, అదనపు పరీక్షలు నిర్వహించాలని సీడబ్ల్యూపీఆర్‌ఎస్ సిఫార్సు చేసింది. అయితే, మేడిగడ్డలోని 1 నుంచి 6 వరకు, 8వ బ్లాక్‌లలో కాంక్రీట్ నాణ్యత సంతృప్తికరంగానే ఉందని నివేదిక వివరించింది. అలాగే, అన్నారం బ్యారేజీలో ఎటువంటి నాణ్యత లోపాలు తలెత్తలేదని, సుందిళ్ల బ్యారేజీలోనూ కాంక్రీట్ నాణ్యత స్థిరంగానే ఉందని నివేదిక వెల్లడించింది.

## తల్లిదండ్రులకు బిగ్ అలర్ట్..! 4 ఏళ్లలోపు పిల్లలకు ఈ మందులు వద్దు! కేంద్రం వార్నింగ్..!

నాలుగేళ్లలోపు పిల్లలకు క్లోర్‌ఫెనిరమైన్ మాలియేట్, ఫినైల్‌ఫైన్ హైడ్రోక్లోరైడ్ కలిగిన ఖీణజ మందులను వాడకూడదని స్పష్టం చేసింది. ఈ డ్రగ్ కాంబినేషన్ ప్రమాదకరమని నిపుణుల కమిటీ సిఫార్సుల మేరకు ఈ ఆంక్షలు విధించారు. తల్లిదండ్రులు వైద్యుల సలహా లేకుండా పిల్లలకు మందులు ఇవ్వవద్దని సూచించారు. చిన్నారుల ఆరోగ్యం, భద్రతను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. క్లోర్‌ఫెనిరమైన్ మాలియేట్, ఫినైల్‌ఫైన్ హైడ్రోక్లోరైడ్ కలిగిన ఫిక్స్‌డ్-డోస్ కాంబినేషన్ (ఖీణజ) ఔషధాలను ఆంక్షలు విధించింది. నాలుగేళ్లలోపు పిల్లలకు ఉపయోగించకూడదని స్పష్టం చేసింది. ఈ కాంబినేషన్‌తో తయారయ్యే ఔషధాలపై ప్రత్యేక హెచ్చరికను తప్పనిసరిగా ముద్రించాలని ఔషధ కంపెనీలను ఆదేశించిందికేంద్ర ప్రభుత్వం శనివారం ఆగస్టు 22, 2026న జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం.. ఈ రెండు ఔషధ పదార్థాలు కలిగిన అన్ని సంబంధిత ఫార్ములేషన్లకు కొత్త నిబంధనలు వర్తించనున్నాయి. ఇకపై ఔషధాల లేబుల్స్, ప్యాకేజీ ఇన్సర్ట్స్, ప్రచార సామగ్రిపై నాలుగేళ్లలోపు పిల్లల వినియోగానికి ఈ కాంబినేషన్ తగదనే విషయాన్ని స్పష్టంగా పేర్కొనాల్సి ఉంటుంది. ఇప్పటికే 2025 ఏప్రిల్ 15న ఈ రెండు పదార్థాలు కలిగిన కొన్ని FDCల విషయంలో ప్రభుత్వం ఇలాంటి చర్యలు తీసుకుంది. తాజాగా నిబంధనలను విస్తరించి.. క్లోర్‌ఫెనిరమైన్ మాలియేట్, ఫినైల్‌ఫైన్ హైడ్రోక్లోరైడ్ రెండింటినీ కలిగి ఉన్న అన్ని సంబంధిత కాంబినేషన్లకు ఈ హెచ్చరికను వర్తింపజేసింది.

**నిపుణుల సిఫార్సులతో నిర్ణయం!**

ఈ నిర్ణయం వెనుక నిపుణుల కమిటీ, డ్రగ్స్ టెక్నికల్ అడ్వైజరీ బోర్డ్ (ఖూాదీ) సిఫార్సులు ఉన్నాయని కేంద్రం తెలిపింది. నాలుగేళ్లలోపు పిల్లలకు ఈ ఔషధ కాంబినేషన్ వల్ల ఆరోగ్యపరమైన ప్రమాదాలు ఉండే అవకాశం ఉందని నిపుణులు సూచించిన నేపథ్యంలో ప్రభుత్వం చర్యలు చేపట్టింది. చిన్నారుల కోసం సురక్షితమైన ప్రత్యామ్నాయ చికిత్సా మార్గాలు అందుబాటులో ఉన్నాయని కూడా పేర్కొంది.

**తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలి!**

పిల్లలకు జలుబు, దగ్గు లేదా ఇతర అనారోగ్య లక్షణాలు కనిపించినప్పుడు తల్లిదండ్రులు స్వయంగా మందులు ఇవ్వకుండా వైద్యుల సలహా తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా నాలుగేళ్లలోపు పిల్లలకు ఏదైనా కాంబినేషన్ ఔషధాన్ని ఇచ్చే ముందు వైద్యుడిని సంప్రదించడం అవసరం. ప్రజా ప్రయోజనం, ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ యాక్ట్, 1940లోని సెక్షన్ 26ఏ కింద కేంద్ర ప్రభుత్వం ఈ ఆదేశాలను జారీ చేసింది. ఈ నిర్ణయంతో చిన్నారులకు మందుల వినియోగంలో మరింత భద్రత కల్పించడమే లక్ష్యంగా కేంద్రం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది

## సైబర్ నేరాలకు అడ్డుకట్టు సిమ్ కార్డుల జారీపై కేంద్రం కఠిన నిబంధనలు..

తెలంగాణ పత్రిక ప్రతినిధి:

సైబర్ నేరాలు, మోసాలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సిమ్ కార్డుల జారీపై కఠిన నిబంధనలను అమలులోకి తెస్తోంది. ఆగస్టు 24 నుంచి ఒక వ్యక్తి పేరిట గరిష్టంగా తొమ్మిది సిమ్ కార్డుల వరకు మాత్రమే అనుమతిస్తారు. జమ్మూ కాశ్మీర్, అస్సోం, ఈశాన్య రాష్ట్రాల్లో ఈ పరిమితిని ఆరు సిమ్‌లకు మాత్రమే పరిమితం చేశారు. డిజిటల్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫామ్ ద్వారా ఈ సిమ్‌ల లెక్క తేల్చనుండగా, కొత్త సిమ్ తీసుకునేటప్పుడు పాత నంబర్ల వివరాలను వెల్లడించడం తప్పనిసరి చేశారు. నిబంధనలకు మించి సిమ్‌లు యాక్టివేట్ చేస్తే 24 గంటల్లోగా వాటిని సస్పెండ్ చేయాలని టెలికామ్ కంపెనీలకు కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

# పాలిటెక్నిక్ కళాశాలల విలీన జీవో 97ను రద్దు చేయాలని దమ్మపేట వద్ద బీఆర్ఎస్ నిరసన

**-కాంగ్రెస్ పోవాలి కేసీఆర్ రావాలి అనే నినాదాలతో దద్దరిల్లిన ఎక్స్ రోడ్**

**తెలంగాణ పత్రిక దమ్మపేట ఆగస్టు 22**

తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన జీవో నంబర్ 97ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం మందలపల్లి చౌరస్తా వద్ద బీఆర్ఎస్ విద్యార్థి, యువజన విభాగాల ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై భారీ రాస్తారోకో జరిగింది. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగ కాంతారావు, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పిలుపు మేరకు నిర్వహించిన ఈ ఆందోళనతో చౌరస్తా హోరెత్తింది

**ప్రధాన డిమాండ్లు:**

జీవో 97 రద్దు: పాలిటెక్నిక్ (డిప్లొమా) విద్యా వ్యవస్థను మరియు కళాశాలలను యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, శక్తి పథకంలో విలీనం చేయడానికి ప్రతిపాదించిన జీవో 97ను వెంటనే వెనక్కి తీసుకోవాలి. లేటరల్ ఎంట్రీ కొనసాగింపు: డిప్లొమా పూర్తయిన విద్యార్థులకు ఈసెట్ ద్వారా నేరుగా బీటెక్ రెండో సంవత్సరంలో చేరే అవకాశాన్ని యథావిధిగా కొనసాగించాలి. విద్యార్థుల భవిష్యత్తు



భద్రత: కొత్త నిర్ణయం వల్ల మళ్లీ ఇంటర్మీడియట్ చదివి ఎంసెట్ రాయాల్సి వస్తే విద్యార్థుల మూడేళ్ల శ్రమ వృధా అవుతుందని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవస్థ బలపేతం: సాంకేతిక విద్యా విభాగాన్ని ప్రత్యేకంగా ఉంచి, ప్రభుత్వమే పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలి. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వెంపటి భరత్ కుమార్, యార్లగడ్డ శ్రీనివాసరావు, మండవ సత్య, దారా యుగుందర్, రావుల శ్రీనివాసరావు, గాజుబోయిన యేసు బాబు, తుమ్మల లక్ష్మణరావు, సర్పంచ్ సోయ్యం సత్యవతి, ఉపసర్పంచ్ ముత్తిన రామకృష్ణ, కాసిని శ్రీను, బుడే, అబ్దుల్ జిన్న, వెలుగోటి మహేష్, దారా రాము, రూప రాంబాబు, ఉయ్యాల లక్ష్మీనారాయణ, మద్దెల పుల్లారావు,



కొలిపోగు ధర్మ, తాళ్ల వెంకటేశ్వరావు, పాకనాటి శ్రీను, వల్లెపు నాగేశ్వరావు, పాశ్యం ప్రసాద్, బండి ప్రసాద్, బాకీ శ్రీను, కొల్లి శేఖర్, నడిపల్లి పోలయ్య, అడపా నరసయ్య నాయుడు, సవలం నరసింహారావు, సోయం హేమంత్, సోయం వీర్రా స్వామి, పానుగంటి లోకేష్, తోలేం మల్లేశ్వరావు, దొద్దుల వెంకన్న, సున్నం బాలకృష్ణ, సోయం నాగేంద్ర బాబు, కిసర ప్రేమ్ సాగర్, తోగర్త నాగరాజు, మచ్చల ముత్యాలు, గుర్రమం వెంకట రామయ్య, కందుకూరి రాంబాబు, మేకల వెంకటేశ్వరావు, చిక్కాల గోపి, చిక్కాల రవీంద్ర, తాళ్ల శివ, రావుల విరభద్రం, రావుల లక్ష్మణ్, పాశం శరన్, చక్రాల పోలరాజు, పిట్టల లాలు, చిలకబత్తుల యేసు తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళిక ప్రకారం రాజన్న ఆలయ నిర్మాణ పనులు చేపట్టాలి

**-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**-వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ అభివృద్ధి పనులపై వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష**

**రాజన్న సిరిసిల్ల, ఆగస్టు,22, తెలంగాణ పత్రిక.**

వేములవాడ టెంపుల్ ఏరియా డెవలప్ మెంట్ అథారిటీ (వీ టీఏడీఏ) ఆధ్వర్యంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.వేములవాడ పట్టణంలో వీటీఏడీఏ ఆధ్వర్యంలో చేపడుతున్న శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం విస్తరణ, అభివృద్ధి, నిత్యాన్నదాన సత్రం నిర్మాణం, బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ నిర్మాణ పనులపై జిల్లా కలెక్టర్ శనివారం వివిధ



శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం విస్తరణ, అభివృద్ధి పనులను ప్రణాళిక ప్రకారం చేపట్టి, వేగవంతంగా, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటివరకు జరిగిన పురోగతిని అధికారులను అడిగి జిల్లా కలెక్టర్ తెలుసుకున్నారు. అధికారులు సమన్వయంతో పని చేయాలని, నిర్మాణ ప్రక్రియలో జాప్యం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిత్యాన్నదాన సత్రం నిర్మాణ పనులను వేగవంతంగా చేపట్టాలన్నారు. ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేసేందుకు మరింత మంది కూలీల సంఖ్య పెంచాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం బద్దిపోచమ్మ ఆలయ విస్తరణ పనులను పరిశీలించిన కలెక్టర్ గడువులోగా ప్రణాళిక ప్రకారం వేగవంతంగా పనులు పూర్తి చేసేలా చూడాలని, సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బీ సీఈ రాజేశ్వర్ రెడ్డి, ఎస్ఈ భీమ్లా నాయక్, ఆలయ ఈవో రమాదేవి, ఆర్ అండ్ బీ డీఈ శాంతయ్య, మోతిలాల్ స్థపతి, సూర్యనారాయణ మూర్తి, తదితరులు ఉన్నారు.

# పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి గితే











**-ప్రజలకు మరింత చేరువగా.. జవాబుదారీతనంతో విధులు నిర్వహించాలి**

**-గ్రామాల్లో రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ ముమ్మరం చేయాలి**

**-దొంగతనాల నివారణకు ప్రత్యేక కార్యచరణ రూపొందించాలి**

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 22**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంబిరావుపేట పోలీస్ స్టేషన్‌ను శనివారం రోజున వార్షిక తనిఖీలలో భాగంగా పోలీస్ స్టేషన్ ను ఎస్పి మహేష్ బి గితే తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఎస్పీ పోలీసు సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించి వారు ప్రదర్శించిన ఫుట్ డ్రిల్, లాఠీ డ్రిల్లు పరిశీలించి అభినందించారు ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా జవాబు దారితనంతో పోలీసు అధికారులు సిబ్బంది బాధ్యతయుతంగా విధి నిర్వహించాలని జిల్లా ఎస్పీ మహేష్ బి గితే అధికారులను ఆదేశించారు అనంతరం స్టేషన్ పరిధిలో నమోదైన కేసులు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, స్టేషన్ రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు,పెట్రోలింగ్ నిర్వహణ, రౌడీషీటర్లు, పాత నేరస్తులపై నిఘా తదితర అంశాలను క్షుణ్ణంగా సమీక్షించి, ప్రజలకు అందిస్తున్న పోలీసు సేవలపై ఆరా తీసి,కేసుల విచారణలో త్వరగతిన దర్యాప్తు, సాక్ష్యాల సేకరణలో నిష్పక్షపాత దృక్పథం అవసరమని తెలిపారు. పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది పనితీరు భేషుగ్గా ఉందని అభినందించారు పోలీస్ స్టేషన్లలో డేటా నమోదు, దర్యాప్తు ప్రక్రియలో పారదర్శకత, నేరాల నియంత్రణలో సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించేందుకు సీసీటీఎన్ఎస్ లో అందుబాటులోకి వస్తున్న అధునాతన సాంకేతిక పద్ధతులను సిబ్బంది అందిపుచ్చుకోవాలని, ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా నిరంతరం సైబర్ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు దొంగతనాల నివారణ ప్రత్యేక కార్యచరణ రూపొందించుకొని దొంగతనం కేసుల ఛేదనపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, నేరస్తులను పట్టుకోవడంలో అవసరమైతే ఆధునిక సాంకేతికతను వినియోగించుకొని కేసులను చేధించడంతో పాటు రికవరీ శాతం పెంచి బాధితులకు వారి సొత్తును తిరిగి అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు స్టేషన్ పరిధిలోనీ గ్రామాలల్లో పెట్రోలింగ్‌ను మరింత ముమ్మరం చేయాలని,డయల్--112కు ఫోన్ రాగానే పెట్రోలింగ్, బ్లూ కోల్ట్ సిబ్బంది సంఘటనా స్థలానికి వేగంగా చేరుకుని బాధితులకు తక్షణ సహాయం అందించాలని సూచించారు స్టేషన్ పరిధిలో అనుమానితులు, రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిరంతర నిఘా ఉంచి తరచూ తనిఖీలు నిర్వహించాలని సూచించారు మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగంపై కఠినంగా వ్యవహరిస్తు, ప్రత్యేక నిఘా కొనసాగించాలని, యువతను మాదక ద్రవ్యాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు ఎస్పీ వెంట డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ వెంకటేష్, ఎస్.ఐ శ్రీకాంత్ , సిబ్బంది ఉన్నారు

# వ్యక్తి అదృశ్యం

**రాజేంద్రనగర్ ప్రతినిధి ఆగస్టు 22 తెలంగాణ పత్రిక.**

వ్యక్తి అదృశ్యమైన సంఘటన శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని రామంజపూర్ తండా కు చెందిన ఆంగోత్ జగన్ (30) తన భార్య పిల్లలతో కలిసి పెద్దమ్మ తండా లో ఉన్న అత్తగారింటికి వెళ్లారు పిల్లల కోసం ఏదైనా తినడానికి తీసుకొస్తానని చెప్పి కొత్తూరుకు వెళ్లి అక్కడి నుండి తన సొంతూరు రామంజపూర్ గ్రామానికి వెళ్లి ఇంట్లోనే బైకు మొబైల్ పెట్టి అక్కడి నుండి జగన్ అదృశ్యమైనట్లు తెలిపారు. కుటుంబ సభ్యులు బంధువులను సంప్రదించిన చుట్టుప్రక్కల ప్రాంతాలలో వెతికిన ఎటువంటి ఆచూకీ లభించకపోవడంతో పోలీసులను ఆశ్రయించినట్లు తెలిపారు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.



# బిబిపేటలో యువజన కాంగ్రెస్ నాయకులు ఇలియాస్ జన్మదిన వేడుకలు



**కామారెడ్డి, ఆగస్టు 22, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

తెలంగాణ రాష్ట్ర యువజన నాయకుడు మహమ్మద్ ఇలియాస్ జన్మదినం సందర్భంగా శనివారం బీబీపేట్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మల్లు మహేష్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం అలాగే ప్రభుత్వ ఆసుపత్రి లో పండ్లు పంపిణీ కార్యక్రమం అలాగే ప్రభుత్వ స్కూల్లో నోట్ బుక్స్ మరియు పెన్నులు పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో అరుణ్ శర్మ, ఉప సర్పంచ్ చందుపట్ల ప్రశాంత్, నాగరాజు, మ్యాదరి స్వామి, శివరాత్రి ప్రవీణ్, కనకరాజు, అన్వేష్ గౌడ్, వెంకటి, స్వామి, రంజిత్, కొరివి స్వామి, జనగామ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులను ఇబ్బందుల పాలు చేయవద్దు

**-ఏఐటీయూసీ జిల్లా నాయకులు జబ్బార్**



**కామారెడ్డి, ఆగస్టు 22, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని స్థానిక లేబర్ కమిషనర్ కి శనివారం ఏఐసిటియు నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు జబ్బర్ మాట్లాడుతూ చంద్రబాబుతో కార్మికుల బతుకులతో చెలగాడ మాడుతుందని అలాగే నాలుగు లేబర్ కోట్లను వెంటనే ఎత్తివేసి 44 కోడ్ లను యధావిధిగా కొనసాగించాలని వారు అన్నారు అనేకమంది కార్మికులు రోజుల తరబడి ఆఫీసుల చుట్టూ తిరుగుతూ పని లేక ఉంటున్నారని అన్నారు కార్మిక కార్యాలయంలో కొత్త కొత్త రూల్స్ తెస్తూ కార్మికులను భయభ్రాంతులకు గురి చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని వెంటనే తీరు మార్చుకోకపోతే తీరా అందంగా కార్యక్రమం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్వామి రమేష్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన

**-డా: సలువాజీ శ్రీధర్ కు పలువురు సన్మానం శుభాకాంక్షలు**



**జగిత్యాల, ఆగస్టు 22 (తెలంగాణ పత్రిక):**

అసిస్టెంట్ డైరెక్టర్‌గా పదోన్నతి పొంది జగిత్యాల జిల్లా పశువైద్య మరియు పశు సంవర్ధక శాఖ కార్యాలయంలో నూతనంగా డా: సలువాజీ శ్రీధర్ బాధ్యతలు చేపట్టారు. తెలంగాణ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్స్ సర్వీస్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించారు. సలువాజీ శ్రీధర్ నూతన బాధ్యతల్లో విజయవంతంగా రాణిస్తూ జగిత్యాల జిల్లా పశు సంవర్ధక శాఖ అభివృద్ధికి విశేషంగా కృషి చేయాలని ఈ సందర్భంగా పలువురు ఆకాంక్షించారు. అసోసియేషన్ తరఫున జిల్లా అధ్యక్షురాలు డా: మనీషా పటేల్ కొమ్మెర, రాష్ట్ర వెటర్నరీ డాక్టర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు డా: బద్దం రాజేందర్ రెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీ డా: గొల్లె అశోక్ జాయింట్ సెక్రటరీ డా. సైండ్ల రాకేష్ వివిధ మండలాలకు చెందిన వైద్యులు డా: సి. హెచ్. సంతోష్ కుమార్ డా: జి. నరేష్ శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించారు. డా: సలువాజీ శ్రీధర్ నూతన బాధ్యతల్లో విజయవంతంగా రాణిస్తూ జగిత్యాల జిల్లా పశుసంవర్ధక శాఖ అభివృద్ధికి విశేషంగా కృషి చేయాలని ఈ సందర్భంగా పలువురు ఆకాంక్షించారు.

# ఫార్మసీ కౌన్సిల్ సభ్యునిగా చిలువేరి మారుతి నియామకం

-ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర వైద్యారోగ్య శాఖ

కామారెడ్డి ఆగష్టు 22, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



తెలంగాణ ఫార్మసీ కౌన్సిల్ సభ్యుడుగా రాష్ట్ర ప్రభుత్వం కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన చిలువేరి మారుతిని నామినేట్ చేయడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా ఐదుగురికి అవకాశం కల్పించగా కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన చిలువేరి మారుతికి అవకాశం రావడం అభినందనీయమన్నారు. ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి, సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

# గిరిజనుల పోడు భూముల్లో బలవంతపు ప్లాంటేషన్ ఆపాలి

-జిల్లా ఫారెస్ట్ కార్యాలయం ముట్టడి
-సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్ర శేఖర్



కామారెడ్డి ,ఆగష్టు 22, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఫారెస్ట్ కార్యాలయం ముట్టడి గిరిజనుల్లో భూముల్లో అక్రమ ప్లాంటేషన్ వెంటనే ఆపాలని ధర్నాలో మద్దతుగా పాల్గొని సిపిఎం జిల్లా కార్యదర్శి కే చంద్రశేఖర్ డిమాండ్ చేశారు వారసత్వంగా కబ్జాలో ఉంటున్న భూముల్లో బక్కపల్సని డబ్బులు లేని గిరిజన రైతు భూములను బలవంతంగా అధికారులు గుంజుకుంటున్నారని ఆయన విమర్శించారు ముట్టడి అనంతరం ఫారెస్ట్ అధికారులు బలవంత ప్లాంటేషన్ ఆపేస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మోహన్ నాయకులు సుభాష్ రమేష్ గణేష్ సీట్యా కమల సరోజ శారద తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఫ్యాక్స్ చైర్మన్ కు సన్మానం



ఇల్లంతకుంట, ఆగస్టు 22 తెలంగాణ పత్రిక

ఫ్యాక్స్ చైర్మన్ గా నియమితులైన ఉట్కూరి వెంకటరమణ రెడ్డి ని శనివారం ఇల్లంతకుంట రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు సంఘ భవనంలో ఘనంగా సన్మానించారు. వారితో పాటు డైరెక్టర్లను కూడా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ... తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే సత్యనారాయణ కు కృతజ్ఞతలు తెలిపారు. తాను నిరంతరం రైతులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. తనను సన్మానించిన రెడ్డి కుల బాంధవులకు కృతజ్ఞతలు తెలుపుతూ, వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం సిరిసిల్ల కార్యవర్గ సభ్యులు కంకణాల శ్రీనివాస రెడ్డి, ఇల్లంతకుంట రెడ్డి సంఘం అధ్యక్షుడు గడ్డం రవీందర్ రెడ్డి, చిట్టి కృష్ణా రెడ్డి, కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, కంది శ్రీనివాస్ రెడ్డి, కంది రాజిరెడ్డి, కట్ట నర్సింహా రెడ్డి, సింగిరెడ్డి ఎల్లారెడ్డి, రాంప్రసాద్ రెడ్డి, మహేందర్ రెడ్డి, వివిధ గ్రామాల రెడ్డి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# చేవెళ్ల డిక్లరేషన్ హామీలను వెంటనే అమలు చేయాలి

-సెప్టెంబరు 3న సిద్దిపేటలో జిల్లా సదస్సు విజయవంతం చేయాలి
- దేవులపల్లి రాజేందర్, జిల్లా అధికార ప్రతినిధి, మహాజన రాజ్యాధికార సమితి

నంగునూరు, ఆగస్టు 22(తెలంగాణ పత్రిక):

చేవెళ్ల డిక్లరేషన్‌లో దళితులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని మహాజన రాజ్యాధికార సమితి జిల్లా అధికార ప్రతినిధి దేవుల పల్లి రాజేందర్ డిమాండ్ చేశారు. హామీల అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే దళితుల హక్కుల సాధన కోసం మరో దశ పోరాటానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. జాతీయ అధ్యక్షుడు మేడి పాపన్న, రాష్ట్ర అధ్యక్షుడు కేదాస్ మోహన్ ఆదేశాల మేరకు సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో మండల కార్యనిర్వాహక అధ్యక్షుడు లింగాల నర్సింలు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో దేవులపల్లి రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సెప్టెంబరు 3వ తేదీన సిద్దిపేట జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న



జిల్లా సదస్సుకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేవులపల్లి రాజేందర్ మాట్లాడుతూ.. చేవెళ్ల డిక్లరేషన్‌లో ప్రకటించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అభయహస్తం పథకాన్ని వెంటనే అమలు చేయాలని కోరారు. దళితులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. దళితుల సంక్షేమ పథకాలు పేరుకే ఉన్నాయని చెప్పారు. క్షేత్రస్థాయిలో వాటి ప్రయోజనాలు అర్హులకు అందడం లేదని విమర్శించారు. పారిశుద్ధ్య కార్మికులను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం రూ.25 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. దళితులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రూ.15 వేల కోట్లతో స్వయం ఉపాధి రుణాలు అందించాలని కోరారు. దళితుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలను సమర్థంగా అమలు చేయాలని అన్నారు. లేనిపక్షంలో హక్కులు, సంక్షేమ పథకాలు సాధించే వరకు విశ్రమించకుండా పోరాటం కొనసాగిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సెప్టెంబరు 3న సిద్దిపేట జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న జిల్లా సదస్సుకు దళితులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల అధికార ప్రతినిధి దేవులపల్లి కృష్ణ, కట్ట భూమయ్య, దేవులపల్లి సిద్దయ్య, దేవులపల్లి చంద్రయ్య, దేవులపల్లి కరుణాకర్, దేవులపల్లి యాదగిరి, దమ్మగళ్ల బాలరాజు, దేవులపల్లి నితిన్, గణేశ్, పాకల గణేశ్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపూర్‌లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

-అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా కృషి
- ఖానాపూర్ సర్పంచ్ బల్ల మల్లేశం

నంగునూరు, ఆగస్టు 22(తెలంగాణ పత్రిక):

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం ఖానాపూర్ గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బల్ల మల్లేశం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బల్ల మల్లేశం మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా



కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను అర్హులైన ప్రతి ఒక్కరూ పొందేలా గ్రామస్థాయిలో అవసరమైన సహకారం అందిస్తామని పేర్కొన్నారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఉపసర్పంచ్ ఘనపురం రమేశ్ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాల సంక్షేమానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు మరింత సులభంగా అందే అవకాశం ఉందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా గ్రామస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు తెలు శ్రీశైలం, ఉడుత రమేశ్, గణపురం ఎల్లం, గ్రామ నాయకులు కాయిత కృష్ణమూర్తి, గుండెల్లి శ్రీకాంత్, గ్రామ పెద్దలు, లబ్ధిదారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మగ్దుంపూర్‌లో వైభవంగా శ్రీ పోచమ్మ దేవాలయ ప్రతిష్ఠా మహోత్సవం







-అమ్మవారి అనుగ్రహంతో పాడి పంటలు సమృద్ధిగా పండాలి
-ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలి
-హరీశ్ రావు, వేముల ప్రశాంత్ రెడ్డి

నంగునూరు, ఆగస్టు 22(తెలంగాణ పత్రిక):

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం మగ్దుంపూర్ గ్రామంలో శ్రీ పోచమ్మ దేవాలయ ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో, వైభవంగా కొనసాగుతున్నాయి. గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. దేవాలయ ప్రతిష్ఠా కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

**ఫల, పుష్పాది, జలాది వాసాల పూజలు**

ప్రతిష్ఠా మహోత్సవంలో భాగంగా అమ్మవారి విగ్రహాలకు నిర్వహించిన ఫల, పుష్పాది, జలాది వాసాల పూజా కార్యక్రమాల్లో హరీశ్ రావు, వేముల ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు. వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, గ్రామం సుభిక్షంగా ఉండాలని వారు ప్రార్థించారు.

**దేవాలయ ప్రతిష్ఠకు రూ.లక్ష విరాళం**

శ్రీ పోచమ్మ దేవాలయ విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమానికి హరీశ్ రావు, వేముల ప్రశాంత్ రెడ్డి తమవంతుగా రూ.లక్ష విరాళం అందజేశారు. గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో చేపట్టిన దేవాలయ నిర్మాణం, ప్రతిష్ఠా కార్యక్రమాలు విజయవంతంగా పూర్తికావాలని ఆకాంక్షించారు. దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలుగానే కాకుండా గ్రామ ప్రజల ఐక్యతకు, సామాజిక సమైక్యతకు ప్రతీకలుగా నిలుస్తాయని పేర్కొన్నారు.

**రైతులు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్ష**

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి కరుణాకటాక్షాలతో వర్షాలు సమృద్ధిగా కురిసి, రైతులకు పాడి పంటలు పుష్కలంగా పండి, ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. రైతులు సంతోషంగా ఉంటే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని, ప్రజల జీవనంలో సుఖసంతోషాలు నెలకొనాలని కోరుకున్నారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో వర్ధిల్లాలని, గ్రామంలో ఎలాంటి విపత్తులు లేకుండా ప్రశాంత వాతావరణం నెలకొనాలని అమ్మవారిని ప్రార్థించారు. మగ్దుంపూర్ గ్రామానికి పోచమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు.

**భక్తిశ్రద్ధలతో పాల్గొన్న గ్రామస్థులు**

దేవాలయ ప్రతిష్ఠా కార్యక్రమానికి గ్రామస్థులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. మహిళలు, వృద్ధులు, యువత, చిన్నారులు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దేవాలయ పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి. ప్రత్యేక పూజలు, మంత్రోచ్చారణలతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ప్రతిష్ఠా మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేపట్టారు. గ్రామ సర్పంచ్ పాకాల శ్రీనివాస్, ఉప సర్పంచ్ లాస్య, మాజీ సర్పంచులు మాయోజు చక్రపాణి, కడారి ప్రభాకర్ రెడ్డి, అచ్చిన మల్లయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యుడు బట్ట బాల రత్నం హరీశ్ రావు వెంట ఉన్నారు. ఈ ప్రతిష్ట మహోత్సవాలలో గ్రామస్థులు అచ్చిన సత్తయ్య, యాదమల్లు, మంత్రి కొమురయ్య, స్వామి, హరికృష్ణ, తాటికొండ రాజు, పోచయ్య, పాలెపు లచ్చాగౌడ్, పోతిరెడ్డి రాములు, అల్లిబిల్లి నరసింగ రావు, పాకాల శంకర్, సురేందర్ రెడ్డి, బట్ట కరుణాకర్, మాయోజు రాజు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన శ్రీ పోచమ్మ దేవాలయ ప్రతిష్ఠా మహోత్సవం ఘనంగా కొనసాగుతుండటంతో మగ్దుంపూర్‌లో పండుగ వాతావరణం నెలకొంది. అమ్మవారి ఆశీస్సులతో గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది, ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, సిరిసంపదలు వెల్లివిరియాలని ఈ సందర్భంగా పలువురు ఆకాంక్షించారు.

# జలసిరి పనులపై సమీక్ష నిర్వహించిన ఎంపీడీవో రాజేందర్ రెడ్డి

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 22

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట ఎంపీడీవో కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి ఏ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బోర్ వెల్ రీఛార్జి పిట్స్ సందర్శించి ,జలసిరి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు ఎల్ నినో ప్రభావము ఉండడం వల్ల బోర్ వెల్ రీఛార్జి పిట్స్, ఫామ్ పాండ్సు, ఫిష్ పాండ్స్, పనులు త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచిస్తూ రైతులు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏపీఓ అరుణ ఏపీఎం జయసుధ టెక్నికల్ అసిస్టెంట్స్ భార్గవాచారి





శ్రీవాణి ,నవీన్, సీసీలు సురేందర్, లావణ్య ,వనిత క్షేత్ర సహాయకులు శంకర్, దేవయ్య, రాజం, మహేష్, అనిల్, విజయ్, ఎల్లయ్య,మేట్స్ లావణ్య దివ్య అనుష పాల్గొన్నారు

# రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో టీటీడీ ఎంక్వయిరీ కార్యాలయం, భారత్ గ్యాస్ గోదాంపై ఈవో ఆకస్మిక తనిఖీ

వేములవాడ, ఆగష్టు 22, తెలంగాణ పత్రిక.

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి (ఈవో) ఎల్. రమాదేవి ఆలయ పరిధిలోని టీటీడీ ఎంక్వయిరీ (వసతి బుకింగ్) కార్యాలయం, భారత్ గ్యాస్ గోదాంను ఆకస్మికంగా తనిఖీ చేశారు. టీటీడీ ఎంక్వయిరీ కార్యాలయంలో వసతి బుకింగ్‌కు సంబంధించిన నగదు, రికార్డులు, రసీదులు, నిర్వహణ విధానాలను పరిశీలించారు. అనంతరం భారత్ గ్యాస్ గోదాంలో సిలిండర్ల నిల్వ, స్టాక్ రిజిస్టర్లు, పంపిణీ రికార్డులు, కార్యాలయ నిర్వహణను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఈవో ఎల్. రమాదేవి మాట్లాడుతూ, రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించి పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. నగదు



లావాదేవీల్లో పూర్తి పారదర్శకత పాటించాలని, స్టాక్ రిజిస్టర్లు మరియు కార్యాలయ రికార్డులను నిర్దేశిత విధానంలో నిర్వహించాలని ఆదేశించారు. గ్యాస్ సిలిండర్ల భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయడంతో పాటు, గోదాంను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. భక్తులకు వసతి బుకింగ్ సేవలను వేగవంతంగా, మర్యాదపూర్వకంగా



అందించాలని, ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలలో పర్యవేక్షకులు అరుణ్, రాజేందర్, ప్రజాసంబంధాల అధికారి (పీఆర్ఓ) పెరుక శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ తిరుపతి తదితర ఆలయ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# జగిత్యాల ప్రభుత్వ వైద్య కళాశాలలో 69 వైద్య అధ్యాపక పోస్టులు

-24న వాక్-ఇన్ ఇంటర్వ్యూలు

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగష్టు 22

జగిత్యాల ప్రభుత్వ వైద్య కళాశాలలో వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న 69 వైద్య అధ్యాపక పోస్టులను కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన +.ా.౯.చీశీ.1276 ప్రకారం ఈ నియామకాలు 31-03-2027 వరకు కాంట్రాక్ట్ పద్ధతిలో చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఖాళీల్లో ప్రొఫెసర్లు 11, అసోసియేట్ ప్రొఫెసర్లు 29, అసిస్టెంట్ ప్రొఫెసర్లు 29 పోస్టులు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఆగస్టు 24న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జగిత్యాల ప్రభుత్వ వైద్య కళాశాలలో నిర్వహించే వాక్-ఇన్ ఇంటర్వ్యూకు హాజరు కావచ్చని



సూచించారు. అభ్యర్థులు విద్యార్హతలు, అనుభవం, రిజిస్ట్రేషన్ తదితర ఒరిజినల్ ధ్రువపత్రాలతో పాటు అవసరమైన పత్రాలను వెంట తీసుకురావాలని తెలిపారు. పోస్టుల వారీగా అర్హతలు, ఎంపిక విధానం, అవసరమైన ధ్రువపత్రాలు, ఇతర పూర్తి వివరాలను www.gmcjagtial.com, వెబ్‌సైట్లో పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. ఈ నియామకాలతో ప్రభుత్వ వైద్య కళాశాలలో బోధనా సిబ్బంది అందుబాటు పెరిగి, వైద్య విద్యార్థులకు మెరుగైన బోధన, శిక్షణ అందడంతో పాటు అనుబంధ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవకాశం కలుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాల, అనుబంధ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా వైద్య సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వహించాలని ఆయన సూచించారు.

# ఉమ్మడి జిల్లాల అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి

కామారెడ్డి ,ఆగస్ట్ 22, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రధాన సమావేశ మందిరంలో శనివారం రెవెన్యూ అంశాలపై, గృహ నిర్మాణ కార్యక్రమాల ప్రగతిపై నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాల రెవెన్యూ, హౌసింగ్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, సర్వే శాఖల అధికారులతో రెవెన్యూ గృహ నిర్మాణ శాఖమంత్రి పొంగులేటి సుధాకర్ రెడ్డి సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్ కుమార్, స్పెషల్ సెక్రటరీ రాజీవ్ గాంధీ




హనుమంతు, గృహ నిర్మాణ సంస్థ ఎం.డీ గౌతమ్, ఉమ్మడి జిల్లా కలెక్టర్లు భవేష్ మిశ్రా, ఆశిష్



సాంగ్వాన్, ఇతర ఉన్నతాధికారులు సమీక్షలో పాల్గొన్నారు.

# వాచ్య తండాలో శ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మండల పూజలు



-గోవింద నామ స్మరణతో మరు మ్రోగిన ఆలయ ప్రాంగణం

-ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు

మిర్యాలగూడ ప్రతినిధి//ఆగస్టు 22:(తెలంగాణ పత్రిక):-

దామరచర్ల మండలం వాచ్య తండా గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించిన మండల పూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ముఖ్య అతిథిగా హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, గ్రామ పెద్దలు, ఆలయ నిర్వాహకులు మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు కి స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేశారు. పూజా కార్యక్రమంలో పాల్గొన్న నల్లమోతు భాస్కరరావు మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులతో వాచ్య తండా గ్రామ ప్రజలు, మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలు, తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సుభిక్షంగా ఉండాలని పైరు పంటలు సమృద్ధిగా పండాలని స్వామి వారిని ప్రార్థించరు. అనంతరం భక్తులు గోవింద నామస్మరణలతో ఆలయ ప్రాంగణం మార్మోమ్రోగింది. ఈ కార్యక్రమంలో ఆంగోతు హథీరామ్ నాయక్, లావూరి మేగ్యా నాయక్, సోము సైదీ రెడ్డి, లావూరి శ్రీను నాయక్, గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు భక్తులు గోవింద నామస్మరణలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది.



# తప్పులతడ్కగా స్మార్ట్ రేషన్ కార్డులు సర్పంచ్




ఓదెల ఆగస్ట్ 22 తెలంగాణ పత్రిక

ఓదెల మండలంలోని హరిపురం గ్రామంలో రేషన్ స్మార్ట్ కార్డు తప్పుగా ముద్రించడంతో పంపి ణీ కార్యక్రమం నిలిపివేశారు ప్రభుత్వం చేపట్టిన రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో కార్డులపై గ్రామం పేరు, పిన్ కోడ్ వివరాలు తప్పుగా ముద్రిం చడంతో పంపిణీని తాత్కాలికంగా నిలిపివేసినట్టు హరిపురం గ్రామ సర్పంచ్ గ్యార వేణి విజయ నాగరాజు పేర్కొన్నారు రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డులను తప్పుల తడకగా ముద్రించిందని దీని ద్వారా లబ్ధిదారులు అనేక అవసర పడే అవకాశం ఉందని అనేక సంక్షేమ పథకాలు ఈ కార్డు తోటే ముడిపడి ఉన్నాయని ఈ కార్డు తప్పుగా ముద్రించడం వల్ల లబ్ధిదారులకు ఇబ్బందులు పడే అవకాశం ఉన్నందున తాత్కాలికంగా నిలిపివేయడం జరిగిందని వెంటనే దీనిపై అధికారులు చర్యలు తీసుకొని సవరించిన తర్వాతనే పంపిణీ కార్యక్రమం చేయాలని పేర్కొన్నారు.




# కోసిగిలో ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు




కొడంగల్/కోసిగి ఆగస్టు 22, (తెలంగాణ పత్రిక):

మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను కోసిగి పట్టణంలో కొడంగల్ నియోజకవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి చిరంజీవికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అభిమానులు, పార్టీ శ్రేణులు ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవి సినీ రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకోవడంతో పాటు సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల మనసుల్లో స్థానం సంపాదించుకున్నారని అన్నారు. రక్తదానం, నేత్రదానం వంటి సేవా కార్యక్రమాల ద్వారా ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచారని పేర్కొన్నారు. చిరంజీవి సేవా స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కొడంగల్ నియోజకవర్గంలో జనసేన పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని ఈ సందర్భంగా చర్చించారు. గ్రామస్థాయిలో పార్టీ కార్యక్రమాలను విస్తృతం చేస్తూ ప్రజలకు చేరువ కావాలని, ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం నిరంతరం ప్రజలతో కలిసి పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు, అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు యువతను పార్టీ కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలని నాయకులు అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో కార్యకర్తలు చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు అరుణ్ కుమార్ గౌడ్, డీకే అశోక్ కుమార్, వెంకట్, పవన్, నాగేష్, హస్నాబాద్ శీను, హస్నాబాద్ హనుమంతు, రవీందర్, దుద్యాల వెంకటేష్, రమేష్, శ్రీనివాస్, మహేష్, బొమ్మరిస్పేట్ మండల నాయకులు ప్రకాష్ నాయక్ తదితర నాయకులు, కార్యకర్తలు, చిరంజీవి అభిమానులు పాల్గొన్నారు.

## ఉచిత కుట్టు మిషన్ల పంపిణీకి బీసీ మహిళల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

**-జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి విజయలక్ష్మి**

భద్రాద్రి కొత్తగూడెం: ఆగస్టు 22 (తెలంగాణ పత్రిక)

జిల్లాలోని నిరుద్యోగ బీసీ మహిళల ఉపాధి కల్పన కోసం 'ఇంటింటా ఇందిరమ్మ కుట్టు మిషన్' పథకం కింద 100% సబ్సిడీతో ఆటోమేటిక్ కుట్టు మిషన్లు పంపిణీ చేయనున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పి. విజయలక్ష్మి తెలిపారు. అర్హులైన మహిళలు http://tgobmms.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని ఆమె సూచించారు. ఆన్‌లైన్ దరఖాస్తులకు సెప్టెంబర్ 13, 2026 చివరి తేదీ అని పేర్కొన్నారు. అర్హతలు: 18 నుండి 55 సంవత్సరాల వయస్సు కలిగిన నిరుద్యోగ బీసీ మహిళలు అర్హులు. కనీసం 5వ తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండాలి. వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి రూ. 1,50,000/-, పట్టణ ప్రాంతాల వారికి రూ. 2,00,000/- లోపు ఉండాలి. నిరుద్యోగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు, అనాథలు మరియు టైలరింగ్ శిక్షణ పొందిన వారికి ప్రాధాన్యం ఇవ్వబడుతుంది. 2023-24లో బీసీ ఒకేషనల్ స్కీమ్ కింద లబ్ధి పొందిన వారు ఈ పథకానికి అనర్హులు.

**సమర్పించాల్సిన పత్రాలు & విధానం:**

ఆధార్ కార్డు, తెల్ల రేషన్ కార్డు, కుల, ఆదాయ, నివాస ధృవీకరణ పత్రాలు, విద్యార్హత మరియు టైలరింగ్ శిక్షణా పత్రాలతో ఆన్‌లైన్ దరఖాస్తు ఫారమ్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. పూర్తి చేసిన దరఖాస్తులను సెప్టెంబర్ 13, 2026 లోగా గ్రామీణులు MPDO గారికి, పట్టణ వాసులు మున్సిపల్ కమిషనర్ గారికి అందజేయాలని విజయలక్ష్మి తెలిపారు.

## విద్యార్థుల భద్రత ప్రతి ఒక్కరి సామూహిక బాధ్యత

**-జిల్లా రవాణా శాఖ అధికారి సంతోష్**




కామారెడ్డి, ఆగస్టు 22, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాలో ఆటో రిక్షాలు, ఇతర వాహనాల ద్వారా ప్రయాణించే విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని జిల్లా రవాణా అధికారి సంతోష్ కుమార్ ఆదేశాల మేరకు రవాణా శాఖ అధికారులు శనివారం ఉదయం ఆటో రిక్షాలు, మినీ క్యాబ్‌ల పై విస్తృత స్థాయిలో ప్రత్యేక తనిఖీలతో పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ తనిఖీల సందర్భంగా కామారెడ్డి ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా, పరిమితికి మించి పిల్లలతో నడుస్తున్న పలు వాహనాలను అధికారులు గుర్తించారు. తహాయక మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు రఫీ, ఉదయ్ సంబంధిత వాహనాల పై చట్టపరమైన చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల భద్రత ప్రతి ఒక్కరి సామూహిక బాధ్యత అని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలకు పంపే సమయంలో వారు సురక్షితమైన, అనుమతులున్న వాహనాల్లోనే ప్రయాణిస్తున్నారా అన్న విషయాన్ని తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు. అలాగే రహదారి భద్రతా నియమాలను కచ్చితంగా పాటిస్తూ రవాణా శాఖకు పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లావ్యాప్తంగా ఇలాంటి ప్రత్యేక తనిఖీలు నిరంతరంగా కొనసాగుతాయని తెలిపారు.

## బయోస్టడ్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేత



మాడుగుల పల్లి// నల్గొండ//ఆగస్టు 22:(తెలంగాణ పత్రిక):-

మాడుగులపల్లి మండల కేంద్రం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బయోస్టడ్ ఇండియా లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో పదోతరగతి విద్యార్థులకు బయోజైయ్ ప్రగతి స్కాలర్షిప్ లో భాగంగా ఉపకార వేతనాలు శనివారం బయోస్టాడ్ ఇండియా లిమిటెడ్ కంపెనీ ప్రతినిధి కృష్ణ, ఆధ్వర్యంలో ఎంఈఓ వెంకటమ్మ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా బయోస్టాడ్ ఇండియా లిమిటెడ్ కంపెనీ వారు మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులు విద్యాభ్యాసానికి చేయూత అందించాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించామని విద్యార్థులు ఉన్నత విద్యకు స్కాలర్షిప్లు ఎంతో ఉపయోగపడతాయని నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రగతి ట్రేడర్స్ కుక్కడం ప్రొప్రైటర్ ఎలుగురి ఏలుగురి సైదులు, సమీర్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రతిరోజూ ప్రజాపాలన

**-ఐదు మండలాల నుంచి వచ్చిన ప్రజల వినతుల స్వీకరణ**

**-అధికారులకు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆదేశాలు**

తెలంగాణ పత్రిక దమ్మపేట, ఆగస్టు 22

ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుని, వాటికి సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపించడమే లక్ష్యంగా అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రతిరోజూ ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం దమ్మపేట మండలం గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజాపాలనకు నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.ఎప్రజలతో ముఖాముఖి ఉదయం నుంచే వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలతో గండుగులపల్లి క్యాంపు కార్యాలయం సందడిగా మారింది. ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రజలను స్వయంగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు అందజేసిన వినతిపత్రాలు, దరఖాస్తులను స్వీకరించి వాటిలోని అంశాలను పరిశీలించారు. ప్రజలు తమ సమస్యలను వివరించిన అనంతరం సంబంధిత శాఖల అధికారులతో ఎమ్మెల్యే ఫోన్‌లో మాట్లాడారు. తక్షణమే పరిష్కరించే అవకాశం ఉన్న సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాల ప్రయోజనాలు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులతో సమన్వయంతో పరిష్కారం రెవెన్యూ, పంచాయతీరాజ్, విద్య, వైద్యం, విద్యు



త్, రహదారులు, తాగునీరు, సంక్షేమ పథకాలు, గృహ నిర్మాణం, భూ సంబంధిత అంశాలతో పాటు పలు సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఒక్కో సమస్యపై సంబంధిత అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే, అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పదేపదే ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి లేకుండా ప్రజాప్రతినిధిగా తన వంతు బాధ్యతను నిర్వర్తిస్తున్నానని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలకు అందుబాటులో ప్రజాప్రతినిధి నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో ప్రతిరోజూ ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తెలిపారు. ప్రజలు నేరుగా తనను కలిసి సమస్యలను చెప్పుకునే అవకాశం కల్పించడమే ఈ కార్యక్రమం ఉద్దేశమన్నారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి వినతిని నిర్లక్ష్యం చేయకుండా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. సమస్యల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలకు సేవలు సకాలంలో అందించాలని సూచించారు. అభివృద్ధితో పాటు సమస్యల పరిష్కారానికీ ప్రాధాన్యం అశ్వారావుపేట నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగించడంతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న వ్యక్తిగత, సామాజిక సమస్యల పరిష్కారానికి కూడా సమాన ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే జారే పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు, సంక్షేమ పథకాల అమలు, విద్య, వైద్యం, రహదారులు, తాగునీరు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ప్రయోజనాలు చేరేలా కృషి చేస్తామని అన్నారు. ప్రజల సూచనలు, ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకుని అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. నిరంతరం కొనసాగనున్న ప్రజాపాలన ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించే ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలు తమ సమస్యలను ప్రజాపాలన కార్యక్రమం ద్వారా తన దృష్టికి తీసుకురావచ్చన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండటం, వారి సమస్యలను పరిష్కరించడం, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. తమ సమస్యలను నేరుగా ఎమ్మెల్యేకు వివరించే అవకాశం లభించడంపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. సమస్యలను ఓపికగా విని, సంబంధిత అధికారులతో అక్కడికక్కడే ఫోన్‌లో మాట్లాడి పరిష్కారానికి ఆదేశాలు ఇవ్వడం పట్ల పలువురు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌డీపీఎస్ కేసుల దర్యాప్తుపై పోలీసు అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక శిక్షణ

దర్యాప్తులో చిన్నపాటి లోపాలకు కూడా తావులేకుండా చట్టపరమైన నిబంధనలను ఖచ్చితం గా పాటించాలి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎన్‌డీపీఎస్ చట్టానికి సంబంధించిన కేసుల దర్యాప్తుపై పోలీసు అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక శిక్షణా తరగతులను నిర్వహించారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, ఈగల్ ఫోర్స్ ఎల్.హెచ్. రాజేశ్వరరావు ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శిక్షణా కార్యక్రమాన్ని శనివారం నాడు కొత్తగూడెం ఐఎంఈ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేశారు. శిక్షణలో ఎన్‌డీపీఎస్ కేసుల్లో నిందితుల గుర్తింపు, అరెస్టు, సీజ్ ప్రక్రియ, పంచనామా, సాక్ష్యాల సేకరణ, కేసు దర్యాప్తు, చార్జ్‌షీట్ దాఖలు తదితర అంశాల్లో పాటించాల్సిన చట్టపరమైన విధానాలపై సమగ్ర అవగాహన కల్పించారు. అదేవిధంగా ఎన్‌డీపీఎస్ చట్టంలోని వివిధ సెక్షన్లు, వాటి అమలు విధానం, కోర్టు విచారణ సమయంలో ఎదురయ్యే అంశాలు, దర్యాప్తులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సాక్ష్యాధారాల పరిరక్షణ తదితర అంశాలను వివరించారు. దర్యాప్తులో చిన్నపాటి లోపాలు కూడా కోర్టు విచారణ సమయంలో న్యాయపరమైన సమస్యలకు దారితీసే అవకాశం ఉన్నందున, ప్రతి దశలోనూ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. డ్రగ్స్ అక్రమ రవాణా, వినియోగాన్ని అరికట్టేందుకు పోలీసులు మరింత సమర్థవంతంగా పనిచేయాలని, ఎన్‌డీపీఎస్ కేసుల్లో దర్యాప్తు నాణ్యతను మెరుగుపరచి నిందితులకు చట్టపరంగా శిక్ష పడేలా పటిష్టమైన ఆధారాలతో కేసులను దర్యాప్తు చేయాలని స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎల్.హెచ్. రాజేశ్వరరావు సూచించారు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ దర్యాప్తులో చోటుచేసుకునే లోపాలను గుర్తించి వాటిని సవరించుకోవడంతో పాటు, కేసుల పురోగతిపై పోలీసు అధికారులు శిక్షణలో తెలియజేసిన సూచనలు పాటించాలని సూచించారు. ప్రతి కేసులోనూ దర్యాప్తు అధికారులు చట్టపరమైన నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ, పక్కా ఆధారా లతో కేసులను బలోపేతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా శిక్షణా తరగతులు నిర్వహించి పోలీసు అధికారులకు, సిబ్బందికి చట్టపరమైన అం శాలపై అవగాహన కల్పించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్లు ఎల్.హెచ్. రాజేశ్వరరావు, ఫణి కుమార్‌లను జిల్లా ఎస్పీ అభినందించి సన్మానించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ, పాల్వంచ డిఎస్పి ఆర్.సతీష్ కుమార్, మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి, ఇల్లందు డిఎస్పి వెంకన్న బాబు, భద్రాచలం డిఎస్పి అరుణ్ కుమార్, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## దొంగతనాలకు పాల్పడిన నిందితులు అరెస్ట్ కేసులు నమోదు రిమాండ్ కు తరలింపు

**-జగిత్యాల రూరల్ సీఐ సుధాకర్ వివరాల వెల్లడి**

జగిత్యాల, ఆగస్టు 22 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల రూరల్ సీఐ సుధాకర్ సారంగాపూర్ ఎస్సై గీత జగిత్యాల రూరల్ మండల్ ఎస్సై ఉమసాగర్ కలసి విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడిస్తూ తేదీ 18 ఆగస్టు 26 రోజున రాత్రి 10:30 గంటల సమయంలో సారంగాపూర్ మండల్ అర్పపల్లి గ్రామంలో ఇంటి తాళం పగలగొట్టి ఇంటిలోని బీరువాలో గల తులం బంగారం చైను దొంగతనం చేసుకుని వచ్చిన స్కూటీని అక్కడే వదిలి పారిపోయినారనే ఫిర్యాదుపైన సారంగాపూర్ పోలీస్ స్టేషన్ లో 109/2026, 331(4) 305 కేసు నమోదు కాగా ఎస్సై గీత ఇన్వెస్టిగేషన్ చేస్తుండగా శనివారం 21 ఆగస్టు రోజున సాయంత్రం 6.00 గంటల సమయంలో సారంగాపూర్ పోలీస్ గ్రామాల పెట్రోలింగ్ చేస్తుండగా రెచపల్లి ఎక్స్ రోడ్డు వద్ద బైక్ పై ఉన్నటువంటి ఇద్దరు వ్యక్తులు పోలీసు వారిని చూసి పారిపోతూ ఉండగా సారంగాపూర్ పోలీసు



వారిని పట్టుకుని విచారించగా వారి పేర్లు 1) ఏ1 ఎనగందుల పవన్ చంద్ గుల్లపేట జగిత్యాల రూరల్ మండల్ వేములవాడలో నివాసం ఉంటున్నాడు. 2) ఏ2 ఇంజనపల్లి జగదీశ్వర్ ఎండపల్లి మండల్ 3) ఏ3 అహ్మద్ హుస్సేన్ కరీంనగర్ 4) ఏ4 కూకట్ల సతీష్ ర్యాకల్దేవిపల్లి ఎలిగేడు మండల్ పెద్దపల్లి డిస్ట్ 5) ఏ5 పాంచాలి సందీప్ హన్మన్వాడ జగిత్యాల 18 వ తేది రాత్రి 11 గం: సమయంలో అర్పపల్లి గ్రామంలోని ఒక ఇంటి తాళం పగలగొట్టి అందులో నుండి 350 రూపాయలు ఒక మూడు చైన్లను దొంగతనం



చేసినారని అప్పుడే ఇంటి ఓనర్ వాళ్ళు రాగా వాళ్ల దొంగతనం చేసి వెంట తెచ్చుకున్న డియో బండిని అక్కడే వదిలేసి పారిపోయినారని అంతే కాక వారు బోయినపల్లి కొడిమ్యాల కోనరావుపేట జగిత్యాల రూరల్ నిజామాబాద్ మండలాలలో పలు దొంగతనాలు చేశారని తెలిపారు. అనంతరం నిందితులను రిమాండ్ కు తరలించమని సీఐ తెలిపారు.

## బిబిపేటలో మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలు

కామారెడ్డి, ఆగస్టు 22,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా బిబిపేట్ మండల్ లో మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలను అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. సందర్భంగా మెగా అభిమానులు కొరివి నరసింహులు పండ్లు పేషెంట్లకు పంచుతూ చిరంజీవి పుట్టిన రోజు సందర్భంగా శనివారం మండలంలో ప్రతి




సంవత్సరం ఇలాగే జరపడం జరుగుతుంది ఇట్టి కార్యక్రమంలో శివరామరెడ్డి పల్లి దోమకొండ లక్ష్మణ్ ఇద్దరు కలిసి కొరివి నరసింహులు దోమకొండ లక్ష్మణ్ గవర్నమెంట్ హాస్పటల్లో పళ్ళు పంచుతూ ఇట్టి కార్యక్రమంలో నర్సింలు రాజు ఎల్లయ్య రమేష్ స్వామి రాజు రమేష్ తదితరులు పాల్గొన్నారు .

# కామారెడ్డిజిల్లా ఆస్పత్రిలో నవజాత శిశువు మృతి



**కామారెడ్డి , ఆగస్టు 22, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లా ఆస్పత్రిలో పుట్టగానే ఈ లోకాన్ని చూడకుండానే ఓ నవజాత మృతి చెందింది. కాగా నవజాత శిశువు మృతికి వైద్యుల నిర్లక్ష్యమే కారణమని ఆరోపిస్తూ బంధువులు ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు. దీంతో ఆస్పత్రిలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులను మోహరించారు. డీఎస్పీ మధుసూదన్ ఆధ్వర్యంలో బందోబస్తును పర్యవేక్షిస్తున్నారు. బాధితుల కథనం ప్రకారం లింగంపేట మండలం ఎక్కపల్లి తండాకు చెందిన సరిచంద్ కు తాడ్వాయి మండలం నందివాడకు చెందిన స్వరూపతో 15 నెలల క్రితం వివాహమైంది. మొదటి కాన్పుకావడంతో పురిటి నొప్పులతో శుక్రవారం ఉదయం కామారెడ్డి జీజీహెచ్ కు వచ్చారు. నొప్పులు ఎక్కువగా ఉన్నాయని ఆపరేషన్ చేయాలని కుటుంబ సభ్యులు వైద్యులను కోరారు. సాధారణ డెలివరీ అవుతుందని వైద్యులు జాప్యం చేయడంతో ఖచ్చితంగా ఆపరేషన్ చేయాలని కుటుంబ సభ్యులు పట్టుబట్టారు. మీరే చేయండి ఆపరేషన్, మాకు తెలియదా ఏం చేయాలో కూడా మాకు చెప్తారా అంటూ సిబ్బంది తమ పై దురుసుగా ప్రవర్తించారని కుటుంబ సభ్యులు తెలిపారు. అయినప్పటికీ ఆపరేషన్ చేయకుండా శనివారం ఉదయం వరకు వేచి చూసి ఆపరేషన్ చేయగా మృతి చెందిన మగబిడ్డ జన్మించాడని వాపోయారు. తమ ఇంటి వారసుడిని వైద్యులు పొట్టన పెట్టుకున్నారని, బిడ్డ చనిపోయిన విషయం కూడా తమకు చెప్పలేదని ఆరోపించారు. మృతి చెందిన మగ శిశువును పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. పోస్టుమార్టం గది వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ విషయమై ఆస్పత్రి సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లును వివరణ కోరగా సదరు గర్భిణీ ఆస్పత్రికి రక్తహీనతతో వచ్చిందని ఆపరేషన్ చేసి డెలివరీ కి వైద్యులు ప్రయత్నిస్తుండగా బాబు రక్తం మింగి మృతి చెందినట్లు తెలిపారు ఈ విషయమై సమగ్ర విచారణ జరిపిస్తామని ఆయన వివరించారు.

# ఎన్‌డీపీఎస్ కేసుల దర్యాప్తుపై పోలీసు అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక శిక్షణ





**భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఆగష్టు 22**

దర్యాప్తులో చిన్నపాటి లోపాలకు కూడా తావులేకుండా చట్టపరమైన నిబంధనలను ఖచ్చితంగా పాటించాలి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎన్‌డీపీఎస్ చట్టానికి సంబంధించిన కేసుల దర్యాప్తుపై పోలీసు అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక శిక్షణా తరగతులను నిర్వహించారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, ఈగల్ ఫోర్స్ ఎల్.హెచ్. రాజేశ్వరరావు ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శిక్షణా కార్యక్రమాన్ని శనివారం నాడు కొత్తగూడెం ఐఎంఈ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేశారు. శిక్షణలో ఎన్‌డీపీఎస్ కేసుల్లో నిందితుల గుర్తింపు, అరెస్టు, సీజ్ ప్రక్రియ, పంచనామా, సాక్ష్యాల సేకరణ, కేసు దర్యాప్తు, చార్జ్‌షీట్ దాఖలు తదితర అంశాల్లో పాటించాల్సిన చట్టపరమైన విధానాలపై సమగ్ర అవగాహన కల్పించారు. అదేవిధంగా ఎన్‌డీపీఎస్ చట్టంలోని వివిధ సెక్షన్లు, వాటి అమలు విధానం, కోర్టు విచారణ సమయంలో ఎదురయ్యే అంశాలు, దర్యాప్తులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సాక్ష్యాధారాల పరిరక్షణ తదితర అంశాలను వివరించారు. దర్యాప్తులో చిన్నపాటి లోపాలు కూడా కోర్టు విచారణ సమయంలో న్యాయపరమైన సమస్యలకు దారితీసే అవకాశం ఉన్నందున, ప్రతి దశలోనూ నిబంధనలను ఖచ్చిత ంగా పాటించాలని సూచించారు. డ్రగ్స్ అక్రమ రవా ణా, వినియోగాన్ని అరికట్టేందుకు పోలీసులు మరింత సమర్థవంతంగా పనిచేయాలని, ఎన్‌డీపీఎస్ కేసుల్లో దర్యాప్తు నాణ్యతను మెరుగుపరచి నిందితులకు చట్టపరంగా శిక్ష పడేలా పటిష్టమైన ఆధారాలతో కేసులను దర్యాప్తు చేయాలని స్పెషల్ పబ్లిక్ ప్రాసి క్యూటర్ ఎల్.హెచ్. రాజేశ్వరరావు సూచించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ దర్యాప్తులో చోటుచేసుకునే లోపాలను గుర్తించి వాటిని సవరించు కోవడంతో పాటు, కేసుల పురోగతిపై పోలీసు అధికారులు శిక్షణలో తెలియజేసిన సూచనలు పాటిం చాలని సూచించారు. ప్రతి కేసులోనూ దర్యాప్తు అధికారులు చట్టపరమైన నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ, పక్కా ఆధారాలతో కేసులను బలోపేతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా శిక్షణా తరగతులు నిర్వహించి పోలీసు అధికారులకు, సిబ్బందికి చట్టపరమైన అంశాలపై అవగాహన కల్పించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్లు ఎల్.హెచ్. రాజేశ్వరరావు, ఫణి కుమార్ లను జిల్లా ఎస్పీ అభినందించి సన్మానించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ, పాల్వంచ డిఎస్పి ఆర్.సతీష్ కుమార్, మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి, ఇల్లందు డిఎస్పి వెంకన్న బాబు, భద్రాచలం డిఎస్పి అరుణ్ కుమార్, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ను మరింత బలోపేతం చేయాలి

**-రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ ఖలీద్ అహ్మద్**




**కామారెడ్డి ,ఆగస్టు 22, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లాలో యువజన కాంగ్రెస్‌ను సంస్థాగతంగా మరింత బలోపేతం చేయాలని రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఇన్‌చార్జి ఖలీద్ అహ్మద్ సూచించారు. కామారెడ్డి పట్టణంలో జిల్లా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో యువజన కాంగ్రెస్ సంస్థాగత బలోపేతం, ఐ వై సి యాప్‌లో గ్రామ కమిటీల ఏర్పాటు, సభ్యత్వ నమోదు, పార్టీ కార్యక్రమాలను గ్రామస్థాయికి తీసుకెళ్లడం తదితర అంశాలపై సమీక్షించారు. ఐ వై సి యాప్ ద్వారా గ్రామ కమిటీల ఏర్పాటును త్వరితగతిన పూర్తి చేయాలని నాయకులు సూచించారు. పార్టీ కోసం గ్రామస్థాయి నుంచి కష్టపడి పనిచేస్తున్న యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు నామినేటెడ్ పోస్టుల్లో అధిక ప్రాధాన్యత కల్పించాలని కోరారు. యువతకు గుర్తింపు, అవకాశాలు కల్పించడం ద్వారా యువజన కాంగ్రెస్ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. ఖలీద్ అహ్మద్ మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ నాయకులు సమన్వయంతో పనిచేస్తూ ప్రతి గ్రామంలో కమిటీలను ఏర్పాటు చేయాలని, యువతను పెద్ద సంఖ్యలో పార్టీతో అనుసంధానం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కార్యక్రమాలను గ్రామస్థాయిలో విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం నిరంతరం పనిచేస్తున్న నాయకులు, కార్యకర్తలకు తగిన గుర్తింపు, అవకాశాలు కల్పించేలా కృషి చేస్తామని తెలిపారు. ఐ వై సి యాప్‌లో గ్రామ కమిటీల ఏర్పాటును పూర్తి చేసి, సంస్థాగత బలోపేతానికి ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీనివాస్, సర్దార్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సందీప్‌తో పాటు మండల, పట్టణ, గ్రామస్థాయి యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రూపా రెడ్డి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**-శ్రీ వేద పాఠశాల కరస్పాండెంట్ తేల్ల అక్షర ఆధ్వర్యంలో.**





**కోటగిరి తెలంగాణ పత్రిక ఆగష్టు 23.**

నల్గొండ జిల్లాలో నాగార్జున పాఠశాల ప్రిన్సిపల్ రూపరెడ్డిని దారుణంగా హత్య చేసిన ఘటనలో ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. శనివారం కోటగిరి మండల కేంద్రంలో శ్రీ వేద పాఠశాల ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ రాస్తారోకో నిర్వహించారు. పాఠశాల నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించి రోడ్డుపై బైఠాయించారు. విద్యార్థులకు విద్యాబుద్ధులను నేర్పిన ఉపాధ్యాయులను హత్య చేయడం బాధాకరం అన్నారు. తల్లిదండ్రులు ఇప్పటికైనా తమ వైఖరిని మార్చుకోవాలి అని అన్నారు. విద్యార్థులను దండించడం వల్ల ఉపాధ్యాయుల పై కక్షను పెంచుకొని ఇలాంటి పనులు చేపట్టడం బాధాకరం అన్నారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు స్వేచ్ఛని ఇవ్వడంతో పాటు క్రమశిక్షణ విషయంలో సహకరించాలి అని కోరారు. ప్రైవేటు బడులకు ఉపాధ్యాయులకు రక్షణ కల్పించడంతోపాటు చట్టం తీసుకొని రావాలి అని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తెల్ల అక్షర ఉపాధ్యాయ బృందం సాయి పవన్ సాయినాథ్ నాగరాజు రాము రమేష్ భీమ్రావు నఫీజ్ చంద్రకళ సంగీత పూజ సుప్రియ గంగాసాగరి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత భవాని నీ సన్మానించిన కలెక్టర్




**కామారెడ్డి, ఆగస్టు 22, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లా గాంధారి మండలం బాలికల పాఠశాల ఉపాధ్యాయిని శ్రీమతి భవాని బొంపెల్లి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయురాలి అవార్డు కు ఎంపిక కావడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ కామారెడ్డి జిల్లా కలెక్టర్ శనివారం అవార్డు పొందిన ఉపాధ్యాయురాలుని పాఠశాలలో కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్‌ఫార్మర్‌లో కాపర్ చోరీ



**ముధోల్: 22ఆగస్టు(తెలంగాణ పత్రిక)**

మండల కేంద్రంలోని జటా శంకర వ్యవసాయ పంట శివారులో శనివారం గుర్తుతెలియని దుండగులు ట్రాన్స్ఫార్మర్ లో విలువైన కాపర్‌ను చోరీ చేసినట్లు ఎస్సై బిట్ల తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం వ్యవసాయ పంట పొలాల్లో రోజు మాదిరిగా రైతులు పనులకు వెళ్లారు. పంట పొలాల్లో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కిందకి పడి ఉండడంతో రైతులు గమనించి పోలీసులకు సమాచారం అందజేశారు. దీంతో ఎస్సై సంఘటన స్థలానికి చేరుకొని వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# రైస్ మిల్లుపై ఏన్ ఫోర్స్ అధికారుల తనిఖీలు

**-రూ.16.80 కోట్ల అక్రమాలు**



**ముధోల్:22ఆగస్టు(తెలంగాణ పత్రిక)**

మండల కేంద్రంలోని ధాన్యలక్ష్మి రైస్ మిల్లుపై సివిల్ సప్లై ఎన్ ఫోర్స్ మెంట్ అధికారి డిఎం సుధాకర్ ఆధ్వర్యంలో శనివారం దాడులు నిర్వహించారు. ఈ ఆకస్మిక తనిఖీలు నిర్వహించగా, రూ. 16.80 కోట్ల ధాన్యం దారి మళ్లినట్లు అధికారులు గుర్తించారు. ప్రభుత్వానికి బియ్యం అందించకుండా అక్రమాలకు పాల్పడిన ఘటనపై అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేయగా, ఒకరిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు

## భాగ్యనగరం అనగానే గుర్తొచ్చేది కులీ కుతుబ్ షాహీ భాగమతిల ప్రేమ



తెలంగాణ పత్రిక ప్రతినిధి

వారి ప్రేమకు గుర్తుగానే పాతబస్తీని కొత్త నగరానికి కలుపుతూ మూసీనదిపై నిర్మించిన.. తొలి వంతెన పురానాపూల్. భాగ్యనగర వాసులు ప్రేమగా ప్యారానాపూల్ అని పిలిచే.... ఈ వారధికి 448 ఏళ్ల చరిత్ర ఉంది. శతాబ్దాలుగా మూసీ నది వరదలను తట్టుకొని... ఠీవీగా నిలబడింది. ఇన్నేళ్లు ఎన్నో ఆటుపోట్లను తట్టుకున్న ఈ వంతెన.. పాలకుల నిర్లక్ష్యంతో శిథిలావస్థకు చేరింది. ఈ సమస్యపై దృష్టి సారించిన రాష్ట్ర ప్రభుత్వం... పురానాపుల్ వంతెనకు కొత్త సొబగులు అద్దాలని నిర్ణయించింది. మూసీనది పునరుజ్జీవంలోభాగంగా సుమారు 10 కోట్ల రూపాయలతో ఈ వంతెనకు కొత్త హంగులు అద్దేందుకు సిద్ధమైంది.

## కొత్తపల్లిలో డెంగ్యూ పై ఇంటింటా సర్వే

-ప్రజలు అందుబాటులో ఉండి సహకరించాలి: హెల్త్ సూపర్‌వైజర్ దయానంద్

కోటగిరి తెలంగాణ పత్రిక ఆగష్టు 22.

కోటగిరి మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో డెంగ్యూ కేసు నమోదు కావడం ఆరోగ్య సూపర్వైజర్ దయానందతోపాటు ఆరోగ్య సిబ్బంది అప్రమత్తమై గ్రామంలోని కాలనీలో ఇంటింట సర్వే చేపట్టారు. ఇటీవల హైదరాబాద్ నుంచి కొత్తపల్లి గ్రామానికి వచ్చిన ఒక యువకుడు తీవ్రమైన జ్వరం రావడంతో కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం నిజామాబాద్‌లోని ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షలు నిర్వహించగా బాలుడికి డెంగ్యూ పాజిటివ్‌గా ధ్రువీకరణ అయ్యింది. వైద్య ఆరోగ్య శాఖ శనివారం గ్రామంలో ఇంటింటా ప్రత్యేక సర్వే ప్రారంభించింది. డెంగ్యూ సహా ఇతర సీజనల్ వ్యాధులు ప్రబలకుండా హెల్త్ సూపర్‌వైజర్ దయానంద్ ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది బృందాలుగా ఏర్పడి ప్రతి ఇంటినీ సందర్శిస్తున్నారు. ఈ సందర్భంగా హెల్త్ సూపర్‌వైజర్ దయానంద్ మాట్లాడుతూ.. వర్షాకాలంలో ప్రబలే





సీజనల్ వ్యాధుల నుండి ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ తమను తాము కాపాడుకోవాలని సూచించారు. గ్రామంలో డెంగ్యూ కేసు వెలుగుచూడటంతో అత్యవసరంగా ఈ సర్వే చేపడుతున్నామని, ఆరోగ్య సిబ్బంది ఇళ్లకు వచ్చినప్పుడు ప్రజలు అందుబాటులో ఉండి పూర్తి సమాచారం అందించి సహకరించాలన్నారు.సర్వేలో భాగంగా ఆరోగ్య సిబ్బంది జ్వరం, ఒళ్లు నొప్పులతో బాధపడుతున్న వారిని గుర్తించి వెంటనే రక్త పరీక్షలు నిర్వహిస్తున్నారు. అలాగే పరిసరాల్లో నీరు నిల్వ ఉండే పాత టైర్లు, పూల తొట్టెలను పరిశీలించి దోమల లార్వాను అంతమొందించేందుకు మందులు పిచికారీ చేశారు. ఇళ్ల చుట్టూ నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు , కాచి చల్లార్చిన నీటినే తాగాలని, రాత్రి వేళల్లో దోమతెరలు ఉపయోగించి సీజనల్ వ్యాధుల నుండి కాపాడుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు.ఎవరికైనా జ్వరం లేదా ఇతర అనారోగ్య లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని కోరారు. ఈ సర్వే కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పుప్పాల గంగారం ఏఎన్ఎమ్ ప్రమీల, ఆశా కార్యకర్తలు రేఖ పంచశీల పంచాయతీ కార్యదర్శి జగదీష్ అంగన్వాడి టీచర్లు కారోబారి లింగం పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## నంగునూరు జెడ్పీ ఉన్నత పాఠశాలకు స్వచ్ఛ విద్యాలయ పురస్కారం

-పాఠశాల సిబ్బందిని అభినందించిన మాజీ మంత్రి హరీశ్‌రావు

నంగునూరు, ఆగస్టు 22(తెలంగాణ పత్రిక):

సిద్దిపేట జిల్లా నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేంద్ర స్వచ్ఛ విద్యాలయ పురస్కారం పొందడం అభినందనీయమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు అన్నారు. పాఠశాల పరిశుభ్రత, పారిశుద్ధ్యం, విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడంలో పాఠశాల సిబ్బంది చేస్తున్న కృషి ప్రశంసనీయమని ఆయన పేర్కొన్నారు. కేంద్ర స్థాయిలో ప్రతిష్టాత్మకమైన స్వచ్ఛ విద్యాలయ పురస్కారాన్ని నంగునూరు జెడ్పీ ఉన్నత పాఠశాల దక్కించుకోవడం పట్ల హరీశ్‌రావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి ఆధ్వర్యంలో పాఠశాల సిబ్బంది శనివారం సాయంత్రం సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హరీశ్‌రావును మర్యాదపూర్వకంగా కలిశారు.



**పాఠశాల సిబ్బందికి అభినందనలు**

స్వచ్ఛ విద్యాలయ పురస్కారం సాధించినందుకు ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బందిని హరీశ్‌రావు అభినందించారు. పాఠశాలల్లో పరిశుభ్రత, పారిశుద్ధ్యం కేవలం అవార్డుల కోసం కాకుండా విద్యార్థుల ఆరోగ్యం, వారి వ్యక్తిగత పరిశుభ్రత, సామాజిక బాధ్యతను పెంపొందించేలా నిరంతరం కొనసాగాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పరిశుభ్రమైన, సురక్షితమైన వాతావరణం అందించడం పాఠశాలల బాధ్యత అని ఆయన అన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, మరుగుదొడ్ల నిర్వహణ, స్వచ్ఛమైన తాగునీటి సదుపాయం, వ్యర్థాల నిర్వహణ వంటి అంశాల్లో నంగునూరు జెడ్పీ ఉన్నత పాఠశాల సాధించిన గుర్తింపు ఇతర పాఠశాలలకు స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు.

**విద్యార్థుల్లో పరిశుభ్రతపై అవగాహన అవసరం**

పరిశుభ్రత అనేది ఒకరోజు కార్యక్రమంగా కాకుండా నిత్యజీవితంలో భాగం కావాలని హరీశ్‌రావు అన్నారు. చిన్ననాటి నుంచే విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తే భవిష్యత్‌లో ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి దోహదపడుతుందని తెలిపారు. పాఠశాలకు కేంద్ర స్థాయి గుర్తింపు రావడం వెనుక ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, సిబ్బంది సమష్టి కృషి ఉందని, ఇదే స్ఫూర్తితో పాఠశాలను మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది తదితరులు హరీశ్‌రావును కలసి పాఠశాలకు సంబంధించిన కార్యక్రమాలను వివరించారు. స్వచ్ఛ విద్యాలయ పురస్కారం సాధించడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ వారు కృతజ్ఞతలు తెలిపారు.

## షార్ట్ సర్క్యూట్ బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

తెలంగాణ పత్రిక , ఆగస్టు 22, నాగార్జునసాగర్ టౌన్:



నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీలోని 4వ వార్డులో ఇటీవల అలిగా హరికాంత్ ఇంట్లో షార్ట్ సర్క్యూట్ కారణ ంగా అగ్నిప్రమాదం చోటుచే సుకుని ఇంట్లోని కొంత సామగ్రి దగ్ధమైంది. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి, తక్షణ అవసరాల నిమిత్తం రూ. 10,000 ఆర్థిక సహాయా న్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి మాట్లా డుతూ, బాధిత కుటుంబానికి భవిష్యత్తులో కూడా ఏ ఆపద వచ్చినా అండగా నిలిచి ఆదుకునేందుకు ముందుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నందికొండ మున్సిపాలిటీ 4వ వార్డు కౌన్సిలర్ మంద గౌతమీ రఘువీర్ బిన్నీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాకం చిట్టి, మాయకోటి శంకర్, MRPS నాయకులు చుక్క ప్రభాకర్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ మద్దాల భాను, త్రివేణి, శాంసన్ కప్పల, అలుపురి రామకృష్ణ, టైలర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఏనుగు నర్సిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ జడ్పీటీసీ పాశం



తెలంగాణ పత్రిక ఆగస్ట్ 22తిప్పర్తి:

మండల పరిదిలోని ఎర్రగడ్డలగూడెం మాజీ సర్పంచ్ ఏనుగు నర్సిరెడ్డి ఇటివల అనారోగ్యంతో చనిపోయారు శనివారం తిప్పర్తి మాజీ జెడ్పిటిసి జిల్లాపరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ పాశం రాంరెడ్డి ఎర్రగడ్డల గూడెం గ్రామంలో వారి నివాసానికి వచ్చి నర్సిరెడ్డి భార్య జయమ్మ , కుమా రుడు వాసుకిరణ్ రెడ్డిలను పరామర్శించి నర్సిరెడ్డి చిత్రపటనికి పూలమాల వేసి నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా పాశం రాంరెడ్డి మాట్లాడుతూ సర్పంచ్ గా నర్సిరెడ్డి గ్రామానికి చేసిన సేవలు మరవలేనివని, పజ్జూరు ఉమ్మడి గ్రామ పంచాయతి పరిది ప్రజలతో కలిసి ఈ ప్రాంత అభివృద్ధి కి పనిచేసి అందరిచేత ప్రశంసలు అందుకున్న గొప్ప వ్యక్తిత్వం కలిగిన వాడని కొనియాడారు. ప్రస్తుత ప్రజాప్రతినిధులు వారి మార్గంలో నడుస్తు పనిచే య్యాలని సూచించారు . ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ యల్లాంల సతీష్ రెడ్డి పజ్జూరు సర్పంచ్ మాతంగి హేమలత శోభన్ బాబు , డీసీసీ జిల్లా ఉపాధ్యక్షులు చింతకుంట్ల రవిందర్ రెడ్డి,డీసీసీ కార్యదర్శులు షేక్ మోయిజ్ , నలపరాజు శ్రీనివాస్ , తిప్పర్తి మాజీ సర్పంచ్ జాకటి మోషా వెంకటాద్రి పాలెం మాజీ సర్పంచ్ దొంతినేని సౌజన్య నాగేశ్వర్ రావు ఉపసర్పంచ్ సింగం నాగమ్మ సైదులు కాంగ్రెస్ నాయకులు ఏనుగు ఇంద్రసేనా రెడ్డి రాగి మురళి జంజరాల సైదులు కంది శ్రీనివాస్ రెడ్డి గడగోజు సత్యనారాయణ ఏనుగు చలపతిరెడ్డి జంజరాల లక్ష్మణ్ ముస్కు మాధవరెడ్డి కత్తుల శరత్, మండారి అశోక్ పాంపాటి గణేష్ పల్లె నాగారాజు చిత్రపు లింగస్వామి ,తదితరులు పాల్గోన్నారు.

## పొంగులేటి' అభయం.. నిరుద్యోగులకు 'రైట్ ఛాయిస్'!

- ఖమ్మం, కొత్తగూడెంలో ఎస్ఐ, కానిస్టేబుల్ ఉచిత కోచింగ్
- పోస్టర్‌ను ఆవిష్కరించిన క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి

కొత్తగూడెం ఆగస్టు 22 (తెలంగాణ పత్రిక )

పోలీస్ కొలువు సాధించి ఖాకీ డ్రెస్‌లో చూడాలనే పేద తల్లిదండ్రుల కలలకు, నిరుద్యోగ యువత పట్టుదలకు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉచిత కోచింగ్ కొండంత అండగా నిలుస్తోంది. రాష్ట్రంలో ఎస్ఐ, కానిస్టేబుల్ నోటిఫికేషన్లు వెలువడిన నేపథ్యంలో.. ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలోని అభ్యర్థుల కోసం ఖమ్మం, కొత్తగూడెం పట్టణాల్లో ఉచిత శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ మేరకు ఖమ్మంలోని క్యాంప్ కార్యాలయంలో ముఖ్య నాయకులతో కలిసి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి సోమవారం గోడపత్రికను ఆవిష్కరించారు.

**- లక్ష్యమే ప్రామాణికంగా.. అగ్రశ్రేణి శిక్షణ...**



ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. 2016లోనే పొంగులేటి ఉచిత కోచింగ్ ద్వారా వందలాది మంది అభ్యర్థులు ఉద్యోగాలు సాధించి నిలదొక్కుకున్నారని గుర్తుచేశారు. ఈసారి హైదరాబాద్‌కు చెందిన అత్యుత్తమ ఫ్యాకల్టీలతో నాణ్యమైన బోధన అందించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులకు ప్రతిరోజూ మాక్ టెస్టులు, ఉచితంగా ప్రింటెడ్ స్టడీ మెటీరియల్, వారానికోసారి గ్రాండ్ టెస్టులు నిర్వహిస్తూ ఫలితమే లక్ష్యంగా తరగతులు నడుస్తాయన్నారు.

**- ఒకే బ్యాచ్‌లో 344 ఉద్యోగాల రికార్డు**

రాష్ట్రంలో పోటీ పరీక్షల శిక్షణలో అగ్రగామిగా ఉన్న 'రైట్ ఛాయిస్ అకాడమీ' చైర్మన్ మెండెం కిరణ్ కుమార్ నేతృత్వంలో ఈ పొంగులేటి ఉచిత శిక్షణ సాగుతుందని నిర్వాహకులు తెలిపారు. గతంలో 2016లో పొంగులేటి-రైట్ ఛాయిస్ కలయికలో ఇచ్చిన శిక్షణ ద్వారా ఒకే బ్యాచ్ నుంచి ఏకంగా 326 మంది కానిస్టేబుళ్లు, 18 మంది ఎస్ఐలు ఎంపికై చరిత్ర సృష్టించారని కిరణ్ గుర్తుచేశారు. ఉద్యోగం సాధించాలనే బలమైన సంకల్పం ఉన్న ప్రతి అభ్యర్థి ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.

**- వాట్సాప్‌లోనే రిజిస్ట్రేషన్**

శిక్షణ పొందేందుకు అభ్యర్థులు తమ వివరాలను (పేరు, ఫోన్ నంబర్, గ్రామం, మండలం, నియోజకవర్గం) క్రింది నంబర్లకు వాట్సాప్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఖమ్మం జిల్లా అభ్యర్థులు 8985095599, భద్రాద్రి కొత్తగూడెం అభ్యర్థులు 8985096699 సంప్రదించాలని మెండెం కిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బొర్రా రాజశేఖర్, ఏదులాపురం మున్సిపాలిటీ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, కోసూరి శ్రీను, కొప్పుల అశోక్ , బజ్జూరి వెంకట్ రెడ్డి, కౌన్సిలర్ వెంకట్ రెడ్డి, వెన్నుపూసల సీతారాములు, బానోత్ కిశోర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పత్తి కుంట ను సందర్శించిన రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి

రాజేంద్రనగర్ ప్రతినిధి ఆగస్టు 22
తెలంగాణ పత్రిక .

గణేష్ నిమర్జనోత్సవాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సఫిగా ఊరేగింపు సాగే విధంగా చర్యలు తీసుకొనున్నట్లు రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రహదారులలో అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను, కరెంటు తీగలను తొలగించి నిమర్జనం సాఫీగా జరిగే విధంగా చర్యలు



తీసుకోవాలని అధికారులకు సూచించారు వినాయక నిమర్జనాలు ఊరేగింపుకు రోడ్డు అనుకూలంగా చేయడం తదితర పనులపై ఆయన చర్చించారు. పత్తికుంటను సందర్శించిన ఆయన వేల సంఖ్యలో వినాయక నిమర్జనాలు అక్కడ కానున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో భారీ బందోబస్తు ఏర్పాట్లను చేయనున్నట్లు తెలిపారు .

# వెంకటరామిరెడ్డి విగ్రహం నెలకొల్పాలని ఏకగ్రీవ తీర్మానం

కామారెడ్డి, ఆగస్టు 22, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డిలో రాజాబాహదూర్ వెంకటరామిరెడ్డి విగ్రహాన్ని నెలకొల్పాలని ప్రసన్నాంజనేయరెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. శనివారం కామారెడ్డిలో రాజా బహదూర్ వెంకటరామిరెడ్డి జయంతి వేడుకలను నిర్వహించారు. ఆయన చిత్రపటానికి టిపిసిసి ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటరామిరెడ్డి తెలంగాణ సమాజానికి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. విద్య సామాజిక అభ్యున్నతికి ప్రజాసేవ రంగాల్లో ఆయన చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సమాజాభివృద్ధి



కోసం ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రసన్నాంజనేయ రెడ్డి సంఘం అధ్యక్షులు ఎస్ లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి రామచంద్ర రెడ్డి, ఉపాధ్యక్షులు హనుమంత్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు మల్లేష్ మోహన్ రెడ్డి, కార్యదర్శి సాయిబాబు రెడ్డి, సంతోష్ రెడ్డి, గుర్రం శ్రీనివాస్ రెడ్డి, రెడ్డి సంఘం సభ్యులు పాల్గొన్నారు. అలాగే జయంతి సందర్భంగా శ్రీ ప్రసన్నాంజనేయ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో కామారెడ్డిలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజా బహుదూర్ వెంకటరామిరెడ్డి జయంతి సందర్భంగా కామారెడ్డిలో విగ్రహ ప్రతిష్ట జరపాలని ప్రసన్నాంజనేయ రెడ్డి సంఘ కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించినారు. కామారెడ్డి ప్రజా ప్రతినిధులు, వ్యాపారవేత్తలు, ప్రజలు, వివిధ రెడ్డి సంఘాల సభ్యులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రసన్నాంజనేయ రెడ్డి సంఘం అధ్యక్షులు ఎస్. లక్ష్మారెడ్డి ప్రధాన కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# నూకపల్లి డబుల్ బెడ్రూం కాలనీ సమస్యలపై బీసీ ఎస్సీ ఎస్టీ జాక్ మహాధర్నా ఎఫెక్ట్

దిగివచ్చిన ప్రభుత్వం 30 కోట్ల నిధులకు ప్రకటన

జగిత్యాల, ఆగస్టు 22 (తెలంగాణ పత్రిక): జగిత్యాల నూకపల్లి అర్బన్ డబుల్ బెడ్రూం కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న 15 ప్రధాన సమస్యల పరిష్కారం కోసం బీసీ, ఎస్సీ, ఎస్టీ జాక్ ఆధ్వర్యంలో మహాధర్న చేయడంతోనే ప్రభుత్వం దిగి వచ్చిందని జగిత్యాల జిల్లా అధ్యక్షుడు మనాల కిషన్ పేర్కొన్నారు. జగిత్యాల ప్రెస్ క్లబ్‌లో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించి ఈ సందర్భంగా మానాల కిషన్ మాట్లాడుతూ గత 20 రోజుల క్రితం స్థానిక ప్రజలతో కలిసి రాష్ట్ర చైర్మన్ డా. విశారదన్ మహరాజ్ ఆధ్వర్యంలో నూకపల్లి డబుల్ బెడ్ రూమ్ వద్ద మహాధర్నా నిర్వహించామన్నారు. కాలనీలో



నెలకొన్న మౌలిక వసతుల సమస్యలపై జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ స్పందించకపోవడంతో ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారని పేర్కొన్నారు. ధర్నా ప్రభావంతో రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం స్పందించిందని హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తదితరులు కాలనీ సమస్యలపై దృష్టి సారించారని నాయకులు పేర్కొన్నారు. నూకపల్లి అర్బన్ డబుల్ బెడ్రూం కాలనీలో మౌలిక సదుపాయాల అభివృద్ధి సమస్యల పరిష్కారం కోసం సుమారు రూ.30 కోట్ల నిధులు మంజూరు చేయనున్నట్లు ప్రకటించినట్లు తెలిపారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయడం వల్లే ప్రభుత్వ స్థాయిలో స్పందన వచ్చిందని అన్నారు. ఈ నిధుల ప్రకటనను ప్రజా ఉద్యమానికి లభించిన విజయంగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఇన్‌చార్జి మ్యదాబోయినీ రాజారాం, శివ మహరాజ్, తిరుపతి, ఉపేంద్ర, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన చందానగర్ ఎస్సై బాలరాజులి

-ఎస్సైతో పాటు రైటర్ కానిస్టేబుల్ రాఘవను సాక్ష్యాలతో పట్టుకున్న అవినీతి నిరోధక శాఖ అధికారులు

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆగస్టు 22, చందానగర్ : (తెలంగాణ పత్రిక )

లంచం తీసుకుంటూ చందానగర్ పోలీస్‌స్టేషన్ ఎస్సై బాలరాజు అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడ్డారు. ఆయనతో పాటు పోలీస్‌స్టేషన్‌లో రైటర్‌గా విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ రాఘవను కూడా ఏసీబీ అధికారులు సాక్ష్యాలతో పట్టుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని చందానగర్ పోలీస్‌స్టేషన్‌లో చోటుచేసుకుంది. లంచం వ్యవహారంపై అందిన ఫిర్యాదు మేరకు ఏసీబీ




అధికారులు పక్కా ప్రణాళికతో చర్యలు చేపట్టినట్లు తెలిసింది. లంచం తీసుకుంటున్న సమయంలో ఎస్సై బాలరాజుతో పాటు రైటర్ కానిస్టేబుల్ రాఘవను ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఈ సందర్భంగా లంచానికి సంబంధించిన ఆధారాలను అధికారులు సేకరించినట్లు తెలిసింది. ప్రజలకు న్యాయం చేయాల్సిన పోలీస్‌స్టేషన్‌లోనే లంచం ఆరోపణలపై అధికారులు ఏసీబీకి చిక్కడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది వ్యవహారశైలిపై కూడా ఈ ఘటన మరోసారి ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఈ వ్యవహారంపై అవినీతి నిరోధక శాఖ అధికారులు పూర్తి వివరాలను వెల్లడించే అవకాశం ఉంది. ఎస్సై బాలరాజు, రైటర్ కానిస్టేబుల్ రాఘవపై ఏసీబీ అధికారులు తదుపరి చట్టపరమైన చర్యలు చేపడుతున్నట్లు సమాచారం. చందానగర్ పోలీస్‌స్టేషన్‌లో ఏసీబీ చర్యతో పోలీసు వర్గాల్లో ఒక్కసారిగా కలకలం నెలకొంది..

# రాజంపేటలో ఘనంగా ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు

-పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న ప్రజా ప్రభుత్వం: గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పటేల్ సాయిబాబా

తెలంగాణ పత్రిక, ఆగస్టు 22 కామారెడ్డి ప్రతినిధి:

రాజంపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పటేల్ సాయిబాబా ఆధ్వర్యంలో మూడు ఇందిరమ్మ ఇళ్లకు గృహప్రవేశ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పటేల్ సాయిబాబా మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం, ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ అలీ సహకారంతో రాజంపేట మండల కేంద్రంలో ఇళ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి, సకాలంలో నిర్మాణాలు పూర్తి చేసి అందిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. గృహప్రవేశం చేసుకున్న లబ్ధిదారులను పటేల్ సాయిబాబా, సర్పంచ్ దుబ్బని శ్రీకాంత్, కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. నూతన వస్త్రాలను అందజేసి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దొబ్బల దుర్గం, మ్యాకల నరసింహులు, జమీల్, భిక్షపతి, రహమత్, చింతల శ్యామయ్య, కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాజా బహద్దూర్ వెంకట్రాంరెడ్డి జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

-అనంతరం పార్టీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి

తెలంగాణ పత్రిక, ఆగస్టు 22, నాగార్జునసాగర్ టౌన్:

నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీలో శనివారం రెడ్డి జనసేన సంఘం ఆధ్వర్యంలో రాజా బహద్దూర్ వెంకట రామారెడ్డి 146వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి హాజరై రాజా బహద్దూర్ వెంకట రామారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కాశీం తండ్రి ఇటీవల గుండెపోటుతో మృతి చెందడంతో ఆయన చిత్రప టానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. పార్టీ తరఫున అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అదేవిధంగా సంఘమిత్ర ఏఈవో వెంకటయ్య శనివారం గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెంద డంతో ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం



చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాజ ప్రసాద్, కౌన్సిలర్లు రామకృష్ణ, నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రామకృష్ణారెడ్డి, చిన్ని, కోటిరెడ్డి, రఘువీర్ బిన్నీ, ఉంగరాల శీను, రాజగో పాల్ రెడ్డి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలకు 'ఆసరా' పింఛన్లతో భరోసా కల్పించాలి!

-చాలీచాలని వేతనాలతో కుటుంబాల నెట్టుకొస్తున్న వర్కర్లు, హెల్పర్లు

-అంగన్‌వాడీల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలి: సీపీఐ అంగన్‌వాడీ వర్కర్స్ జిల్లా కార్యదర్శి రెడ్డి అరుణ డిమాండ్

భద్రాద్రి కొత్తగూడెం, తెలంగాణ పత్రిక అశ్వాపురం, ఆగస్టు 22 :-



గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారుల సంరక్షణ, గర్భిణులు, బాలింతల ఆరోగ్యం కోసం నిరంతరం శ్రమిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లకు రాష్ట్ర ప్రభు త్వం ప్రత్యేకంగా ఆసరా పింఛన్లు మంజూరు చేసి ఆర్థిక భరోసా కల్పించాలని సీపీఐ అనుబంధ అంగన్‌వాడీ వర్కర్స్ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి రెడ్డి అరుణ డిమాండ్ చేశారు. ?ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కార్యకర్తలు అత్యల్ప వేతనాలతో పనిచేస్తూ తీవ్ర ఆర్థిక ఇబ్బందుల నడుమ కుటుంబాలను నెట్టుకొస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజానికి పునాది అయిన బాలల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తూ, భావితరాలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో అంగన్‌వాడీల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లే, సమాజ సేవలో ముందుంటున్న అంగన్ వాడీ టీచర్లు, సహాయకులకు ఆసరా పథకం కింద పింఛన్లు మంజూరు చేసేలా ప్రత్యేక నిర్ణయం తీసుకోవాలని ఆమె కోరారు. అంగన్‌వాడీల శ్రమను గుర్తించి వారికి ఉద్యోగ భద్రత, సామాజిక పింఛన్ భరోసా కల్పించేందుకు ప్రభుత్వం వెంటనే స్పందించాలని రెడ్డి అరుణ విజ్ఞప్తి చేశారు.

## అంజయ్యనగర్‌లో అక్రమ భవనాలపై హైడ్రా కొరడా.. త్వరలో కూల్చివేతలు

తెలంగాణ పత్రిక , (ఆగస్టు 22) అంజయ్యనగర్:



హైదరాబాద్ గచ్చిబౌలిలోని అంజయ్యనగర్‌లో ఏడంతస్తుల భవనం కుప్పకూలిన ఘటనపై హైడ్రా అధికారులు సీరియస్‌గా స్పందించారు. ప్రమాద స్థలాన్ని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అంజయ్య నగర్‌లో బిల్డర్ సాజిద్ నిర్మించిన భవనాలపై స్థానికులు పలు ఫిర్యాదులు చేస్తున్నారని రంగనాథ్ తెలిపారు. కేవలం 50 గజాల స్థలంలోనే ఏడంతస్తుల భవనంతో పాటు పెంట్‌హౌస్ నిర్మిస్తున్నారని చెప్పారు. ఈ ప్రాంతంలో ఇలాంటి నిర్మాణాలు చాలా ఉన్నాయని, అనేక భవనాలకు కనీస సెట్‌బ్యాక్‌లు కూడా లేవని పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలను త్వరలోనే కూల్చివేస్తామని హైడ్రా కమిషనర్ స్పష్టం చేశారు. అంజయ్యనగర్‌లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి అక్రమ నిర్మాణాలను గుర్తిస్తామని తెలిపారు. ఇక్కడి భవనాలను ఎక్కువగా హాస్టళ్లుగా వినియోగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ప్రమాదాల నేపథ్యంలో హాస్టళ్లను ఖాళీ చేయాలని భవన యజమానులకు సూచిస్తున్నట్లు రంగనాథ్ చెప్పారు. అంతేకాకుండా నాలాను ఆక్రమించి ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపట్టారని.. అలాంటి నిర్మాణాలపై కూడా చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. ఏడంతస్తుల భవనం కూలిన ఘటన నేపథ్యంలో అంజయ్యనగర్‌లో అక్రమ నిర్మాణాలపై హైడ్రా ప్రత్యేక దృష్టి పెట్టడంతో స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

## ఘోర రోడ్డు ప్రమాదంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతి

తెలంగాణ పత్రిక, (ఆగస్టు 22) రాయదుర్గం:



హైదరాబాద్ రాయదుర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఖాజాగూడలో తెల్లవారు జామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీ సమీపంలో బైక్ అదుపుతప్పి కిందపడటంతో ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అక్కడికక్కడే మృతి చెందగా.. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పశ్చిమ బెంగాల్ రిజిస్ట్రేషన్ ఉన్న బైక్‌పై ముగ్గురు యువకులు ఖాజాగూడ నుంచి గచ్చిబౌలి అంజయ్యనగర్ వైపు వెళ్తున్నారు. స్టాఫ్ ఇంజినీరింగ్ కాలేజీ రెండో గేటు సమీపంలో కేర్ హాస్పిటల్ మెయిన్ రోడ్డు వైపు మలుపు తీసుకుంటుండగా బైక్ అదుపుతప్పి కిందపడింది. ఈ ప్రమాదంలో పశ్చిమ బెంగాల్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అబ్బాస్ సిద్ధిక్ (25) తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. బైక్ నడుపుతున్న సహస్ర ఛటోపాధ్యాయ (25), వెనుక కూర్చున్న అభిజిత్ సింగ్ (25) తీవ్రంగా గాయపడ్డారు. వారిని చికిత్స నిమిత్తం సమీపంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న రాయదుర్గం పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి గల పూర్తి కారణాలను పోలీసులు ఆరా తీస్తున్నారు.

# హార్ట్‌కు స్టెంట్ వేశారా? ఏ పనులు చేయొచ్చు.. ఏవి చేయకూడదు? శృంగారంలో ఎప్పుడు పాల్గొనవచ్చంటే

తెలంగాణ పత్రిక ప్రతినిధి

హార్ట్‌కు స్టెంట్ వేసిన తర్వాత ఎలాంటి పనులు చేయాలి? బరువులు ఎప్పుడు ఎత్తొచ్చు? వ్యాయామం, డ్రైవింగ్, ఉద్యోగానికి ఎప్పుడు వెళ్లొచ్చు? ముఖ్యంగా శృంగారంలో ఎప్పుడు పాల్గొనవచ్చు? స్టెంట్ తర్వాత తీసుకోవాల్సిన మందులు, పాటించాల్సిన జాగ్రత్తలు, అత్యవసరంగా ఆస్పత్రికి వెళ్లాల్సిన లక్షణాలపై నిపుణుల సూచనలు ఇవే.గుండెకు రక్తాన్ని సరఫరా చేసే రక్తనాళాల్లో పూడిక ఏర్పడినప్పుడు యాంజియోప్లాస్టీ చేసి స్టెంట్ వేస్తారు. స్టెంట్ వేసిన తర్వాత చాలా మంది సాధారణ జీవితాన్ని కొనసాగించవచ్చు. అయితే వెంటనే ఎక్కువ శారీరక శ్రమ చేయకుండా శరీరానికి తగినంత విశ్రాంతి ఇవ్వడం, వైద్యులు సూచించిన మందులను క్రమం తప్పకుండా వాడటం చాలా ముఖ్యంస్టెంట్ తర్వాత నడవొచ్చా స్టెంట్ వేసిన తర్వాత పరిస్థితి స్థిరంగా ఉంటే తేలికపాటి నడకను సాధారణంగా ప్రారంభించవచ్చు. మొదట కొద్దిసేపు నెమ్మదిగా నడిచి, ఎలాంటి ఇబ్బంది లేకపోతే క్రమంగా సమయాన్ని పెంచుకోవచ్చు. అయితే హార్ట్‌అటాక్ తర్వాత స్టెంట్ వేసినవారికి వ్యాయామం ప్రారంభించే సమయం వేరుగా ఉండొచ్చు. వైద్యుల సూచనతో కార్డియాక్ రిహాబిలిటేషన్లో చేరితే వ్యాయామాన్ని సురక్షితంగా క్రమంగా పెంచుకోవచ్చు. ఏ పనులు చేయొచ్చు స్టెంట్ వేసిన తర్వాత ఆరోగ్య పరిస్థితిని బట్టి.. నెమ్మదిగా నడవడం, తేలికపాటి ఇంటి పనులు చేయడం, సాధారణ వ్యక్తిగత పనులు చేసుకోవడం, వైద్యుల సూచనతో క్రమంగా వ్యాయామం చేయడం, కార్డియాక్ రిహాబిలిటేషన్‌లో పాల్గొనడం చేయవచ్చు. అయితే శరీరం అలసిపోయినప్పుడు విశ్రాంతి తీసుకోవాలి. ఒకేసారి ఎక్కువ పని చేయకుండా క్రమంగా శారీరక శ్రమను పెంచుకోవడం మంచిది. ఏ పనులకు దూరంగా ఉండాలి ముఖ్యంగా స్టెంట్ వేసిన మొదటి కొన్ని రోజులు భారీ శారీరక శ్రమకు దూరంగా ఉండాలి. బరువులు ఎత్తడం, వేగంగా పరుగెత్తడం, ఎక్కువగా మెట్లు ఎక్కడం, కఠినమైన వ్యాయామాలు, అధిక శ్రమతో కూడిన పనులు వెంటనే ప్రారంభించకూడదు. యాంజియోప్లాస్టీ సమయంలో మణికట్టు లేదా తొడ వద్ద కాథెటర్ పెట్టినట్లయితే ఆ ప్రాంతంపై ఎక్కువ ఒత్తిడి పడకుండా జాగ్రత్త వహించాలి. ఎప్పుడు బరువైన పనులు ప్రారంభించాలనే విషయాన్ని వైద్యుడిని అడిగి తెలుసుకోవడం మంచిది. మందులు మాత్రం అస్సలు మానకూడదు స్టెంట్ వేసిన తర్వాత రక్తం గడ్డకట్టకుండా ఉండేందుకు వైద్యులు కొన్ని మందులను సూచిస్తారు. ఆస్పిరిన్ (ూంజూఱతీఱఅ), క్లోపిడోగ్రెల్ (జశ్రీశీజూఱస్త్రతీవశ్రీ), టికాగ్రెలర్ (ుఱషఁస్త్రతీవశ్రీశీతీ) వంటి మందులు అందులో ఉండవచ్చు. ఈ మందులను వైద్యుల సలహా లేకుండా ఒక్కసారిగా ఆపకూడదు. ముఖ్యంగా స్టెంట్ వేసిన కొద్దికాలంలో ఈ మందులను ఆపడం వల్ల స్టెంట్‌లో రక్తం గడ్డకట్టే



ప్రమాదం ఉంటుంది. అందుకే మందుల మోతాదును తగ్గించడం, పెంచడం లేదా పూర్తిగా ఆపడం వంటివి స్వయంగా చేయకూడదు.శృంగారంలో ఎప్పుడు పాల్గొనవచ్చు స్టెంట్ వేసిన తర్వాత శృంగార జీవితాన్ని పూర్తిగా ఆపాల్సిన అవసరం సాధారణంగా ఉండదు. అయితే ఎప్పుడు తిరిగి శృంగారంలో పాల్గొనాలనేది ప్రతి వ్యక్తి గుండె పరిస్థితిపై ఆధారపడి ఉంటుంది. హార్ట్‌అటాక్ రాకుండా, సమస్యలు లేకుండా యాంజియోప్లాస్టీ చేసి స్టెంట్ వేసిన వ్యక్తి పరిస్థితి స్థిరంగా ఉంటే.. సాధారణంగా కొన్ని రోజుల నుంచి సుమారు ఒక వారం తర్వాత శృంగారంలో పాల్గొనే అవకాశం ఉంటుంది. అయితే వ్యక్తి ఆరోగ్య పరిస్థితిని బట్టి వైద్యుడు ఎక్కువ సమయం వేచి ఉండాలని సూచించవచ్చు. హార్ట్‌అటాక్ వచ్చిన తర్వాత స్టెంట్ వేసినవారు మాత్రం తొందరపడకూడదు. గుండె పరిస్థితి స్థిరపడిన తర్వాత, వైద్యుడు అనుమతించినప్పుడు మాత్రమే శృంగారాన్ని ప్రారంభించడం మంచిది. కొందరికి కొన్ని వారాల సమయం పట్టవచ్చు. శృంగారం చేయడానికి ముందు ఒక విషయం గుర్తుంచుకోవాలి. శృంగారం కూడా ఒక రకమైన శారీరక శ్రమే. కాబట్టి సాధారణంగా కొద్దిదూరం వేగంగా నడవడం లేదా కొన్ని మెట్లు ఎక్కడం వంటి మితమైన శారీరక శ్రమను ఛాతినొప్పి, తీవ్రమైన ఊపిరి తీసుకోవడంలో ఇబ్బంది లేకుండా చేయగలిగితే శృంగారాన్ని తట్టుకునే సామర్థ్యం ఉండే అవకాశం ఉంది. అయితే దీనిని ఖచ్చితమైన వైద్య పరీక్షగా భావించకూడదు. అనుమానం ఉంటే కార్డియాలజిస్ట్‌ను సంప్రదించడం మంచిది. మొదటిసారి శృంగారంలో పాల్గొనేటప్పుడు.. చాలా అలసటగా ఉన్నప్పుడు ప్రయత్నించకూడదు. అధికంగా తిన్న వెంటనే శృంగారంలో పాల్గొనకపోవడం మంచిది. ఛాతినొప్పి లేదా ఊపిరి తీసుకోవడంలో ఇబ్బంది ఉంటే ప్రయత్నించకూడదు. శృంగారం సమయంలో ఛాతినొప్పి, తీవ్రమైన శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, తలతిరగడం లేదా అసౌకర్యం వస్తే వెంటనే ఆపాలి. గుండె పరిస్థితిపై అనుమానం ఉంటే ముందుగానే వైద్యుడిని సంప్రదించాలి.డ్రైవింగ్ ఎప్పుడు చేయొచ్చు సమస్యలు లేకుండా యాంజియోప్లాస్టీ చేసినవారికి కొంతకాలం విశ్రాంతి తర్వాత డ్రైవింగ్‌కు తిరిగి వెళ్లవచ్చు. అయితే డ్రైవింగ్‌కు ఎన్ని రోజులు విరామం ఇవ్వాలనేది వ్యక్తి పరిస్థితి, హార్ట్‌అటాక్ వచ్చిందా లేదా, వృత్తిపరమైన డ్రైవింగ్ చేస్తున్నారా వంటి అంశాలపై ఆధారపడి ఉంటుంది. అందుకే డిశ్చార్జ్ సమయంలో వైద్యుడు ఇచ్చే సూచనలను పాటించడం మంచిది. ఉద్యోగానికి ఎప్పుడు వెళ్లొచ్చు ఆఫీస్‌లో కూర్చొని చేసే తేలికపాటి పనులకు త్వరగా తిరిగి వెళ్లే అవకాశం ఉంటుంది. కానీ నిర్మాణ రంగం, వ్యవసాయం, కూలీ పని, బరువులు ఎత్తే ఉద్యోగాలు వంటి శారీరక శ్రమ ఎక్కువగా ఉండే పనులు చేసేవారు మాత్రం వైద్యుడి సలహా తీసుకోవాలి. హార్ట్‌అటాక్ తర్వాత స్టెంట్ వేసినవారికి విశ్రాంతి, పునరావాస సమయం మరింత ఎక్కువగా ఉండవచ్చు. ఆహారంలోనూ మార్పులు అవసరం స్టెంట్ వేసిన తర్వాత కేవలం మందులు తీసుకుంటే సరిపోదు. గుండెకు సంబంధించిన ప్రమాద కారకాలను కూడా నియంత్రించాలి. ఉప్పు తక్కువగా తీసుకోవాలి. నూనె, సంతృప్త కొవ్వులు ఎక్కువగా ఉన్న ఆహారాన్ని తగ్గించాలి. కూరగాయలు, పండ్లు, సంపూర్ణ ధాన్యాలు వంటి ఆరోగ్యకరమైన ఆహారాన్ని పెంచాలి. పొగతాగడం పూర్తిగా మానేయాలి. మద్యం విషయంలో వైద్యుడి సలహా తీసుకోవాలి. బరువు, రక్తపోటు, కొలెస్ట్రాల్, మధుమేహాన్ని నియంత్రణలో ఉంచుకోవాలి. ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే ఆస్పత్రికి వెళ్లాలిస్టెంట్ వేసిన తర్వాత.. తగ్గని లేదా తీవ్రమైన ఛాతినొప్పి, ఊపిరి తీసుకోవడంలో తీవ్రమైన ఇబ్బంది, మూర్ఛ లేదా తీవ్రమైన తలతిరుగుడు, చల్లటి చెమటలు, కాథెటర్ పెట్టిన ప్రాంతంలో ఆగని రక్తస్రావం, ఆ చేయి లేదా కాలు చల్లబడటం, మొద్దుబారడం లేదా తీవ్రమైన నొప్పి వంటి లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా అత్యవసర వైద్య సహాయం తీసుకోవాలి. హార్ట్‌కు స్టెంట్ వేశారని జీవితాంతం అన్ని పనులకు దూరంగా ఉండాల్సిన అవసరం లేదు. సరైన మందులు, ఆరోగ్యకరమైన ఆహారం, క్రమమైన వ్యాయామం, పొగతాగడం మానేయడం, వైద్యుల సూచనలు పాటించడం ద్వారా చాలామంది సాధారణ జీవితాన్ని కొనసాగించవచ్చు. అయితే స్టెంట్ వేసిన ప్రతి వ్యక్తికి రికవరీ సమయం ఒకేలా ఉండదు. హార్ట్‌అటాక్ వచ్చిందా లేదా, ఎన్ని రక్తనాళాల్లో సమస్య ఉంది, ఎన్ని స్టెంట్లు వేశారు, గుండె పనితీరు ఎలా ఉంది, ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నాయా వంటి అంశాల ఆధారంగా సూచనలు మారుతాయి. కాబట్టి ముఖ్యంగా వ్యాయామం, బరువైన పనులు, డ్రైవింగ్, శృంగారం వంటి విషయాల్లో మీ కార్డియాలజిస్ట్ సూచనలకు ప్రాధాన్యత ఇవ్వాలి.

## ఆగస్టు 24న మోటార్ రవాణా బంద్‌కు బీఆర్‌టీయూ పిలుపు




తెలంగాణ పత్రిక , (ఆగస్టు 22) నాచారం:

ఆటో, క్యాబ్, స్కూల్ వ్యాన్ డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 24న నిర్వహించనున్న రాష్ట్రవ్యాప్త మోటార్ రవాణా బంద్‌ను విజయవంతం చేయాలని బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఆటో, యాప్ ఆధారిత సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈ బంద్ నిర్వహించనున్నట్లు తెలిపారు. బంద్‌కు మద్దతుగా నాచారం పరిధిలోని మల్లాపూర్ చౌరస్తాలో బీఆర్‌టీయూ ఆధ్వర్యంలో ఆటో ర్యాలీ చేపట్టారు. వేముల మారయ్య నేతృత్వంలో జరిగిన ఈ ర్యాలీలో డ్రైవర్ల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, వారి న్యాయమైన డిమాండ్లపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని నాయకులు కోరారు. ఆటో, క్యాబ్, స్కూల్ వ్యాన్ డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని వారు విజ్ఞప్తి చేశారు. బంద్‌కు డ్రైవర్లు, కార్మికులు పెద్ద సంఖ్యలో మద్దతు తెలిపి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి అక్కి రామాంజనేయులు, వర్కింగ్ ప్రెసిడెంట్ పాండు నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు శాతం రమేష్, గోపాల్, తమిళ్ సీను, పోలే రమేష్, ముదుగుల రమేష్, హనుమంతు, నరేష్, బాలరాజు, అనిల్, బాలు నాయక్, భూపతి, అశోక్, నాగరాజు గౌడ్, అనీఫ్, రాములు, రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

## రేపటి భవిష్యత్తు ఎలక్ట్రిక్ బైకులదే

తెలంగాణ పత్రిక ఆగస్టు 22,సూర్యాపేట:



భవిష్యత్తులో ఎలక్ట్రిక్ బైకుల వినియోగం మరింత పెరగనుందని ఎంజీవన్ భూమి ఎలక్ట్రికల్ బైక్ కంపెనీ వ్యవస్థాపకులు రంగారెడ్డి మనోహర్‌రెడ్డి అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అమ్మ గార్డెన్ ఎదురుగా ఉన్న ఎంఎన్ఆర్ బ్లాంకెట్ హాల్లో సీఅండ్ఎఫ్ సూర్యాపేట డీలర్ బూర మల్సూర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లా డారు. ప్రస్తుతం పెరుగుతున్న ఇంధన ధరలు, కాలుష్య సమస్యలకు ఎలక్ట్రిక్ వాహనాలు మంచి ప్రత్యామ్నాయంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఎలక్ట్రిక్ బైకుల వినియోగంతో ఇంధన ఖర్చులు తగ్గడంతో పాటు పర్యావరణానికి మేలు జరుగుతుందని అన్నారు. ప్రజలు ఎలక్ట్రిక్ వాహనాలపై అవగాహన పెంచుకుని భవిష్యత్తు అవసరాలకు అనుగు ణంగా వాటిని వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీరారెడ్డి, ప్రవీణ్ రెడ్డి, జనార్దన్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పూల గురుస్వామికి గురు పురస్కారం ప్రదానం

కట్టంగూర్, ఆగస్టు 22:

అయ్యప్ప తత్వాన్ని స్వీకరించి విస్తృతం చేసేందుకు పాటుపడుతూ ధార్మిక సేవ చేస్తున్న గురువర్యులకు మహాశాస్త్ర సేవా సంఘం హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో శనివారం చిక్కడపల్లిలోని త్యాగరాయ గానసభలో గురు పురస్కారాలను ప్రధానం చేశారు. కట్టంగూర్ మండల కేంద్రానికి చెందిన సాయి మణికంఠ ఆలయ గురు స్వామి వంగూరు లక్ష్మయ్య(పూల గురుస్వామి) గురుస్వామిని ఈ అవార్డుకు ఎంపిక చేశారు. పూల గురుస్వామితోపాటు సతీమణి లక్ష్మిలకు గురు పురస్కారాన్ని శబరిమలై అయ్యప్ప స్వామి వంశస్తులైన పందల వంశీయుడు సురేష్ శర్మ ముఖ్యఅతిథిగా హాజరై అవార్డును ప్రధానం చేశారు. ఈ అవార్డు కింద జ్ఞాపికను అందజేస్తూ శాలువాతో సత్కరించారు. వంగూరు లక్ష్మయ్య గురుస్వామి చిన్ననాటి నుండి ఆధ్యాత్మిక వాతావరణంలో పెరుగుతూ అయ్యప్ప స్వామి వారి దీక్షను అత్యంత



భక్తిశ్రద్ధలతో స్వీకరిస్తున్న విషయం అందరికీ విదితమే. గురుపరంపరగా ఎంతోమంది అయ్యప్ప భక్తులను తీర్చిదిద్ది వారికి ధార్మిక విలువలను నేర్పించడమే కాకుండా, భక్తుల సహకారంతో కట్టంగూర్ ప్రాంతంలో అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణాన్ని పూర్తి చేయించడంతోపాటు ఆధ్యాత్మిక సేవలు అందిస్తున్నారు. హిందూ ధర్మ పరిరక్షణకు, అయ్యప్ప భక్తి ప్రచారానికి, గురుపరంపర అభివృద్ధికి వారు చేసిన విశేష కృషిని గుర్తిస్తూ ఈ పురస్కారాన్ని అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మహాశాస్త్ర సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ రాజు గురుస్వామి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ సభలో పలువురు గురుస్వాములు, అయ్యప్ప భక్తులు పాల్గొని లక్ష్మయ్య గురుస్వామి దంపతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో హరిహరపుత్ర సేవా సమితి ప్రధాన కార్యదర్శి పెందోట సోము, కోశాధికారి పొట్టబత్తుల కృష్ణమూర్తి, ఆర్యన్ భజన్స్ పిల్లలమర్రి ఉపేందర్, వంగూరి మణికంఠ మిత్రులు పాల్గొన్నారు. పూల స్వామి గురు పురస్కారం అందుకోవడం పట్ల కట్టంగూరు సాయి మణికంఠ దేవాలయం చైర్మన్, మాజీ ఎంపీపీ జేల్లా ముత్తిలింగయ్య, కోశాధికారి గుడిపాటి శివప్రసాద్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న, హరిహర పుత్ర సేవాసమితి అధ్యక్షుడు బజ్జూరి యాదయ్య తదితరులు శుభాభినందనలు తెలిపారు.

# బూరుగు అంజయ్య స్మారక గ్రంథాలయం ప్రారంభం

కట్టంగూర్, ఆగస్టు 22:

తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ ఉమ్మడి నల్లగొండ జిల్లా సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ బూరుగు అంజయ్య స్మారక గ్రంథాలయం శనివారం మండలంలోని ఈదులూరులో ప్రారంభమైంది. సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ గ్రంథాలయాన్ని పార్టీ జిల్లా కార్యదర్శి సాగర్, మాజీ సర్పంచ్ పున్నా ఆగయ్య, ప్రస్తుత సర్పంచ్ విప్పలపల్లి అనితా శ్రీనివాస్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని ప్రజల పక్షాన నిరంతరం పోరాడిన గొప్ప యోధుడు బూరుగు అంజయ్య అని కొనియాడారు. ఈదులూరు గ్రామానికి దాదాపు 45 ఏళ్లపాటు



ఏకగ్రీవంగా సర్పంచ్‌గా ఎన్నికై సేవలు అందించడం, ఆయనపై ప్రజలకున్న అపారమైన విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు, పోరాట స్ఫూర్తిని నేటి తరాలకు అందించేందుకే ఈ స్మారక గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. యువత, విద్యార్థులు, ప్రజలలో పఠనాసక్తిని పెంపొందించడానికి, చరిత్ర, ప్రజా ఉద్యమాలపై అవగాహన పెంచుకోవడానికి ఈ గ్రంథాలయం ఎంతో ఉపయోగప డుతుందని తెలిపారు. బూరుగు అంజయ్య ఆశయ సాధన కోసం కృషి చేయడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో పిడియస్‌యు రాష్ట్ర అధ్యక్షుడు పి. మహేష్, పార్టీ డివిజన్ కార్యదర్శి అంబటి చిరంజీవి, జిల్లా నాయకులు గజ్జి రవి, మాజీ సర్పంచులు ఐతగోని నారాయణ, గద్దపాటి దానయ్య, పంచాయతీ కార్యదర్శి వెంకన్న, పెరక శ్రీనివాస్, వార్డు సభ్యులు దండంపెల్లి శ్రీనివాస్, మురారిశెట్టి సైదమ్మమోహన్, బూరుగు సత్యనారాయణ, బూరుగు నగేష్, జానపాటి దేవయ్య, రామదాసు, ఇప్పలపల్లి శ్రీనివాస్, గద్దపాటి అంజయ్య, మారబోయిన అంజయ్య, గంట మార్కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# అప్రమత్తంగా... ప్రమాదాలకు దూరంగా ఉండాలి

-విద్యుత్ లైన్లు తెగితే తాకొద్దు..
-నకిరేకల్ విద్యుత్తు ఇంచార్జ్ ఎ డి ఈ,కట్టంగూర్ ఏఈ హుస్సేన్

కట్టంగూర్, ఆగస్టు 22:



విద్యుత్ ప్రమాదాల కొరికాకుండా ప్రజలు అప్రమత్తతో వ్యవహరించాలని, వ్యవసాయ బావులు, పొలాల వద్ద విద్యుత్ లైన్లు తెగిపడితే రైతులు, వినియోగదారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని నకిరేకల్ విద్యుత్ ఇంచార్జి ఏ డి ఈ, మండల విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్ ఉబ్బేపల్లి హుస్సేన్ సూచించారు. శనివారం ఆయన వీడియో తో మాట్లాడుతూ తెగిపడిన విద్యుత్ తీగలను పొరపాటున కూడా తాకకూడదని స్పష్టం చేశారు. పొలాల్లో 11 కేవీ, లేదా ఎల్‌టీ విద్యుత్ లైన్లు ప్రమాదవశాత్తు తెగిపడితే ప్రజలు ఎవరూ వాటి దరిదాపుల్లోకి వెళ్లవద్దని సూచించారు. ప్రమాదం గురించి తెలియక ఇతరులు కూడా అటువైపు వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం ఏర్పడినా, విద్యుత్ ప్రమాదాలు జరిగినా వినియోగదారులు వెంటనే స్పందించాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో కట్టంగూర్ విద్యుత్ సబ్‌స్టేషన్ 8712469322 ఫోన్ నంబర్‌కు సమాచారం అందించాలని హుస్సేన్ కోరారు.

# అమావాస్య రాత్రి ఆ గ్రామంలో పక్షులు ఎందుకు ఆత్మహత్య చేసుకుంటాయి?

## మన దేశంలోని ఈ మిస్టరీ విలేజ్ గురించి తెలిస్తే

తెలంగాణ పత్రిక స్పెషల్ స్టోరీ

పక్షులు గుంపులు గుంపులుగా వచ్చి ఒకే చోట ఆత్మహత్యలు చేసుకుంటాయంటే నమ్మడం కష్టమే.. కానీ ఇది కల్పిత కథ కాదు.. నిజం.. మనదేశంలోనే ప్రతీ ఏటా సెప్టెంబర్ నుండి నవంబర్ మధ్యకాలంలో వందలాది పక్షులు మర్మమైన రీతిలో ప్రాణాలు విడుస్తుంటాయి. పక్షులు ఎందుకు ఇలా వింతగా ప్రాణాలు తీసుకుంటున్నాయి? ఆ ఒక్క గ్రామంలోనే ఈ ఘోరం ప్రతి ఏటా ఎందుకు జరుగుతుంది? అనేది తెలుసుకుందాంమనుషులు తీవ్రమైన మనస్తాపం, దుఃఖం, ఓటమి లేదా అహంకారం వల్ల ఆత్మహత్యలకు పాల్పడటం వింటూనే ఉంటాం. కానీ పక్షులు గుంపులు గుంపులుగా ఒకే ప్రదేశానికి వచ్చి ఆత్మహత్య చేసుకోవడం ఎక్కడైనా విన్నారా? ఇది ఏమాత్రం కల్పిత కథ కాదు.. నూటికి నూరు శాతం నిజం. మన దేశంలోని ఒక మారుమూల గ్రామంలో ప్రతీ ఏటా వందలాది పక్షులు మర్మమైన రీతిలో కిందపడి చనిపోతుంటాయి. మనుషుల ఆత్మహత్యల వెనుక రకరకాల విచారకరమైన కారణాలు ఉండవచ్చు.. మరి పక్షులు ఎందుకు ఇలా ప్రాణాలు తీసుకుంటున్నాయి? ఆ ఒక్క గ్రామంలోనే ఈ వింత దృశ్యం ఎందుకు రిపీట్ అవుతుంది? ఆ అంతుచిక్కని రహస్యాల వెనుక ఉన్న అసలు నిజాలు ఏంటీ అనేది తెలుసుకోవాలని చాలా మందికి ఆసక్తిగా ఉంటుంది.

**ఎక్కడుంది ఈ వింత గ్రామం?**

అస్సాంలోని దిమా హసావో జిల్లాలోని కొండల మధ్య ఉన్న ఒక చిన్న అందమైన ప్రాంతమే జటింగా. ప్రధానంగా గిరిజన తెగలకు చెందిన ప్రజలు నివసించే ఈ ప్రాంతాన్ని స్థానికులు, పర్యాటకులు పక్షుల మృత్యు లోయ అని పిలుస్తారు. ప్రతి సంవత్సరం వర్షాకాలం పూర్తయ్యాక.. అంటే సెప్టెంబర్ నుండి నవంబర్ మధ్యకాలంలో ఇక్కడ అత్యంత విచిత్రమైన వాతావరణం ఏర్పడుతుంది. ఈ సమయంలో వందలాది పక్షులు ఉన్నట్టుండి చెట్లను,



భవనాలను, విద్యుత్ స్తంభాలను ఢీకొని ప్రాణాలు విడుస్తుంటాయి.అసలు రాత్రివేళ అక్కడ ఏం జరుగుతుంది? గ్రామస్తులు, ప్రత్యక్ష సాక్షుల ప్రకారం.. ముఖ్యంగా అమావాస్య రాత్రులలో, వాతావరణం దట్టమైన పొగమంచు, మేఘాలతో కప్పబడి ఉన్నప్పుడు ఈ విపరీతం జరుగుతుంది. రాత్రి 7 గంటల నుండి 10 గంటల మధ్య సమయంలో కింగ్ ఫిషర్లు, టైగర్ బిట్టర్న్లు, లిటిల్ ఎగ్రెట్లు, పచ్చ పావురాలు వంటి రకరకాల స్థానిక పక్షుల గుంపులు ఉన్నట్టుండి గ్రామం వైపు ఎగురుతూ వస్తాయి. దిక్కుతోచని స్థితిలో, అత్యంత వేగంగా వచ్చి అక్కడ ఉన్న వెదురు కర్రలను, చెట్ల కొమ్మలను, స్తంభాలను తీవ్రంగా ఢీకొడతాయి. రక్తగాయాలై కిందపడి ప్రాణాలు వదులుతాయి.దుష్టశక్తుల ప్రకోపమేనా? స్థానికులు ఏమంటున్నారు దశాబ్దాలుగా జరుగుతున్న ఈ ఘోరాన్ని చూసి స్థానిక ప్రజలు తీవ్రంగా భయాందోళన చెందుతుంటారు. ఆకాశంలో తిరిగే దుష్టశక్తులు లేదా దెయ్యాలే ఈ పక్షులను కిందకు గుంజి చంపేస్తున్నాయని వారు గట్టిగా నమ్ముతారు. గ్రామాన్ని పీడిస్తున్న ఏదో శాపం వల్లే పక్షులు ఇలా ఆత్మహత్య చేసుకుంటున్నాయని ఇప్పటికీ భావిస్తుంటారు.

**పక్షి శాస్త్రవేత్తలు ఏం చెబుతున్నారు?**

ఈ అంతుచిక్కని మిస్టరీని ఛేదించేందుకు ప్రముఖ పక్షి శాస్త్రవేత్త అన్వరుద్దీన్ చౌదరితో పాటు అనేకమంది అంతర్జాతీయ నిపుణుల బృందాలు జటింగాలో పరిశోధనలు జరిపాయి. సైన్స్ ప్రకారం ఇవి ఆత్మహత్యలు కావని, వాతావరణ మార్పుల వల్ల జరుగుతున్న ప్రమాదాలు అని తేల్చారు. నిపుణులు చెబుతున్న ప్రధాన కారణాలు ఇవే.. ఆవాసాలు కోల్పోవడం: వర్షాకాలంలో అస్సాంలోని లోతట్టు ప్రాంతాలు తీవ్ర వరదలకు గురవుతాయి. దీంతో పక్షులు తమ నివాసాలను కోల్పోయి, సురక్షిత ప్రాంతాలకు వలస వెళ్లే క్రమంలో జటింగా లోయ గుండా ప్రయాణిస్తాయి. దిశ కోల్పోవడం: సెప్టెంబర్ -- నవంబర్ మధ్య ఇక్కడ వీచే బలమైన ఈదురుగాలులు, దట్టమైన పొగమంచు వల్ల ముఖ్యంగా చిన్న, అనుభవం లేని పక్షులు దిక్కుతోచక అయోమయానికి గురవుతాయి. కాంతికి ఆకర్షితమవ్వడం: చీకటి, దట్టమైన పొగమంచులో దారి తెలియక తికమకపడుతున్న పక్షులకు గ్రామంలో వెలిగే దీపాలు, వీధి దీపాలు, సెర్చ్‌లైట్ల వెలుగులు కనిపిస్తాయి. దీంతో వెలుతురు ఉన్న వైపు వేగంగా దూసుకొచ్చి, దారిలోని చెట్లను, ఇళ్లను ఢీకొని ప్రాణాలు కోల్పోతాయి. భూ అయస్కాంత క్షేత్రంలో మార్పులు: ఆ సమయంలో ఆ కొండ ప్రాంతంలోని నీటిలో, నేలలో ఉండే తాత్కాలిక అయస్కాంత ధర్మాలలో మార్పులు రావడం వల్ల, పక్షుల అంతర్గత నావిగేషన్ వ్యవస్థ దెబ్బతింటుందని కూడా కొందరు శాస్త్రవేత్తలు చెబుతారు.

**మన దేశంలోనే కాదు.. ప్రపంచవ్యాప్తంగా..**

ఇలా పక్షులు దిశకోల్పోయి ప్రాణాలు కోల్పోయే వింత ప్రవర్తన కేవలం భారతదేశంలోని జటింగా గ్రామానికే పరిమితం కాలేదు. ఆసియాలోని ఫిలిప్పీన్స్, మలేషియా వంటి దేశాల్లోని కొన్ని కొండ ప్రాంతాలలో కూడా నిర్దిష్ట వాతావరణ పరిస్థితుల్లో ఇలాంటి ఘటనలు జరుగుతుంటాయని పక్షి శాస్త్రవేత్తలు స్పష్టం చేస్తున్నారు.

# పొలంలో వేసే యూరియా ఎలా తయారవుతుందో తెలుసా? దీన్ని వెనకున్న కథ చిన్నది కాదు..

తెలంగాణ పత్రిక ప్రతినిధి

పంట అనగానే అందరికీ టక్కున గుర్తుకొచ్చేది యూరియా. కానీ మార్కెట్లో లభించే ఈ తెల్లటి గింజల వెనుక దేశ సరిహద్దులు దాటి సాగే ఒక భారీ నెట్‌వర్క్ ఉందనే విషయం మీకు తెలుసా? సముద్ర గర్భంలోని గ్యాస్ క్షేత్రాలు, అంతర్జాతీయ ఎల్ఎన్‌జీ టెర్మినల్స్ నుంచి మొదలయ్యే ఈ ప్రయాణం.. కెమికల్ కంపెనీలు, రైల్వే నెట్‌వర్క్ మీదుగా చివరకు రైతు పొలం వరకు సాగుతుందిదవ్యవసాయం అనగానే ప్రతీ రైతుకు ముందుగా గుర్తుకొచ్చే పేరు యూరియా. పంట ఏదైనా సరే.. చెట్టు పచ్చగా, ఏపుగా పెరగడానికి పొలంలో యూరియా చల్లాల్సిందే. అయితే బస్తాల్లో మనకు లభించే ఈ తెల్లటి రసాయన ఎరువు అసలు ఎలా తయారవుతుంది? ఫ్యాక్టరీలో తయారయ్యే ఎరువు రైతు పొలం వరకు ఎలా చేరుకుంటుంది? అనే విషయాలు చాలామందికి తెలియవు. మొక్కల ఎదుగుదలకు అత్యంత అవసరమైన నైట్రోజన్‌ని అందించే ప్రధాన మూలం యూరియా. ఘన రూపంలో లభించే ఎరువులలో అత్యధికంగా 46శాతం నైట్రోజన్ కలిగిన ఏకైక ఎరువు ఇది. మనం కొనే ప్రతి 45 కిలోల యూరియా బస్తాలో దాదాపు 20.7 కిలోల నైట్రోజన్ సత్తువ ఉంటుంది. మిగతా ఎరువులతో పోలిస్తే ధర తక్కువగా ఉండటం, ప్రభుత్వం సబ్సిడీ ఇవ్వడం వల్ల మనదేశంలో వరి, పత్తి, చెరకు, మొక్కజొన్న రైతులు దీనికి ఎక్కువగా




ప్రాధాన్యత ఇస్తారు.గాలి, నీరు, గ్యాస్‌తో ఎరువు తయారీ.. యూరియా తయారీ ప్రక్రియ వినడానికి చాలా ఆశ్చర్యంగా ఉంటుంది. దీన్ని తయారు చేయడానికి ప్రధానంగా సహజ వాయువు, గాలి, నీరు ముడి పదార్థాలుగా పనిచేస్తాయి. గ్యాస్ రవాణా: మనదేశంలోని కేజీ బేసిన్, బొంబాయి హై తో పాటు రష్యా, ఖతార్ వంటి విదేశాల నుండి దిగుమతి చేసుకున్న ఎల్ఎన్‌జీ గ్యాస్‌ను ఫ్యాక్టరీలకు తరలిస్తారు.గ్యాస్ రవాణా: మనదేశంలోని కేజీ బేసిన్, బొంబాయి హై తో పాటు రష్యా, ఖతార్ వంటి విదేశాల నుండి దిగుమతి చేసుకున్న ఎల్ఎన్‌జీ గ్యాస్‌ను ఫ్యాక్టరీలకు తరలిస్తారు.అమ్మోనియా ఉత్పత్తి: గ్యాస్ నుంచి లభించే హైడ్రోజన్, గాలిలో ఉండే నైట్రోజన్‌ను అధిక పీడనం వద్ద కలిపి అమ్మోనియా తయారు చేస్తారు. రసాయన చర్య: ఈ అమ్మోనియాకు కార్బన్ డయాక్సైడ్ జోడించి ద్రవరూప యూరియాగా మారుస్తారు. పూసల్లాంటి గింజలు: పెద్ద పెద్ద ప్రిల్లింగ్ టవర్ల పైనుంచి ఈ ద్రవాన్ని కిందకు చిలకరించడం వల్ల, అది గాలికి చల్లబడి తెల్లటి గుండ్రటి గింజలుగా మారుతుంది. మనదేశంలో ప్రధాన ప్లాంట్లు భారతదేశంలో ప్రతి ఏటా 3 కోట్ల మెట్రిక్ టన్నులకు పైగా యూరియా ఉత్పత్తి అవుతోంది. తెలంగాణలోని రామగుండం, ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడలతో పాటు గుజరాత్, ఉత్తరప్రదేశ్, ఒడిశాల్లోని భారీ కర్మాగారాల్లో ఇది నిరంతరం తయారవుతోంది. నీమ్ కోటింగ్ వెనుక అసలు కథ గతంలో యూరియాను నాన్-అగ్రి కేటగిరీకి అనధికారికంగా మళ్లించేవారు. దానిని అరికట్టడమే కాకుండా భూమిలో వేసిన యూరియా త్వరగా ఆవిరైపోకుండా ఉండటానికి ప్రతి బస్తాకూ వేపనూనె పూత తప్పనిసరి చేశారు. దీనివల్ల నైట్రోజన్ నిదానంగా విడుదలవుతూ మొక్కలకు ఎక్కువ రోజులు బలాన్నిస్తుంది. ఫ్యాక్టరీ నుండి మీ చేతికి ఎల్లా వస్తుంది? గ్యాస్ క్షేత్రాలు నుంచి యూరియా ప్లాంట్.. ఈ తర్వాత ప్యాకింగ్ రైల్వే గూడ్స్ రేక్స్ ద్వారా రాష్ట్ర, జిల్లా స్థాయి గోదాములకు చేరిక సొసైటీలు, ప్రైవేట్ డీలర్లకు పంపిణీ ఆధార్ ఆధారిత మెషిన్ ద్వారా రైతుకు విక్రయంరైతులు గుర్తుంచుకోవాల్సిన నిజం చాలామంది యూరియా ఎక్కువ చల్లితే దిగుబడి ఎక్కువ వస్తుందని పొరబడతారు. కానీ మితిమీరిన వాడకం వల్ల పైరుపై పురుగుల దాడి పెరుగుతుంది. అలాగే నేల సారం దెబ్బతింటుంది. కాబట్టి నేల పరీక్ష నివేదికను బట్టి పొటాష్, భాస్వరం ఎరువులతో పాటు తగిన మోతాదులోనే యూరియాను వాడటం మంచిది.

## ట్రాఫిక్ పోలీసుల భద్రత కోసం రిఫ్లెక్టివ్ బెల్ట్‌ల పంపిణీ

**-రాత్రి వేళల్లో విధులు నిర్వహించే సిబ్బంది భద్రతకు ప్రత్యేక చర్యలు.**

**- పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా.**




తెలంగాణ పత్రిక ఆగస్టు 22 రామగుండం :

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా రహదారులపై విధులు నిర్వహించే ట్రాఫిక్ పోలీసుల భద్రత కోసం రిఫ్లెక్టివ్ బెల్ట్‌లు, బాడీ బెల్ట్‌లు,రాత్రి వేళల్లో స్పష్టంగా కనిపించేలా ఉపయోగపడే భద్రతా పరికరాలను పంపిణీ చేశారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో చౌరస్తాలు, ప్రధాన రహదారులపై విధులు నిర్వహించే ట్రాఫిక్ పోలీసు సిబ్బంది వాహనదారులకు స్పష్టంగా కనిపించేలా ఈ రిఫ్లెక్టివ్ పరికరాలు ఉపయోగపడతాయని తెలిపారు.విధుల నిర్వహణలో సిబ్బంది భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా పేర్కొన్నారు.ట్రాఫిక్ నియంత్రణలో అప్రమత్తంగా వ్యవహరిస్తూ, రహదారి భద్రతా నిబంధనలను పాటిస్తూ విధులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు.ట్రాఫిక్ పోలీసుల భద్రతతో పాటు వాహనదారులు, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నామని సీపీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరరావు,ఆర్ఐ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సేవల్లో సాంకేతికత-- ఆధునిక వ్యవసాయానికి శిక్షణా కార్యక్రమం

తెలంగాణ పత్రిక , ఆగస్టు 22 మందమర్రి:



మండలంలోని సండ్రోన్ పల్లి రైతువేదిక లో వ్యవసాయ సాంకేతిక నిర్వహణ సంస్థ (ఆత్మ)ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ వారు డిజిటల్ వ్యవసాయం. రైతు సేవల్లో సాంకేతికత-- ఆధునిక వ్యవసాయానికి కొత్త దిశ పై శిక్షణా కార్యక్రమం శనివారం నిర్వహించారు. కార్యక్రమం లో భాగంగా చెన్నూర్ సహాయ వ్యవసాయ సంచాలకులు బానోత్ ప్రసాద్ మాట్లాడుతూ. సాంకేతిక పరిజ్ఞానం,మొబైల్ యాప్‌లు, ఇంటర్నెట్, ఉపగ్రహ చిత్రాలు డిజిటల్ సేవలను ఉపయోగించి వ్యవసాయాన్ని మరింత సులభతరం, సమర్థవంతం,లాభదాయకంగా మార్చడమే డిజిటల్ వ్యవసాయం అని వివరించారు.డిజిటల్ వ్యవసాయంలో ముఖ్యమైన సేవలు

**-రైతు రిజిస్ట్రీ**

రైతుల వివరాలు,భూమి పంటలకు సంబంధించిన సమాచారాన్ని డిజిటల్‌గా నమోదు చేయడం. డిజిటల్ పంట నమోదు/పంటల సర్వే సాగు చేసిన పంటల వివరాలను డిజిటల్ విధానంలో నమోదు చేయడం. ఎరువుల బుకింగ్ సేవలు అవసరమైన ఎరువులను డిజిటల్ విధానంలో బుక్ చేసుకోవడం.వాతావరణ సమాచారం వర్షపాతం, ఉష్ణోగ్రత, వాతావరణ హెచ్చరికల ఆధారంగా పంటల నిర్వహణ. డిజిటల్ మార్కెట్ సమాచారం పంటల ధరలు,మార్కెట్ డిమాండ్ విక్రయ అవకాశాలను తెలుసుకోవడం.మొబైల్ వ్యవసాయ సలహాలు చీడపీడలు, వ్యాధులు, ఎరువులు,పంటల యాజమాన్యంపై నిపుణుల సలహాలు పొందడం గురించి వివరించారు. రైతులకు ప్రయోజనాలు సమయానికి వ్యవసాయ సమాచారం,సరైన పంట యాజమాన్య నిర్ణయాలు,ఇన్‌పుట్ ఖర్చుల తగ్గింపు,వాతావరణ ఆధారిత పంట నిర్వహణ, మార్కెట్ సమాచారంతో మెరుగైన విక్రయ నిర్ణయాలు, ప్రభుత్వ వ్యవసాయ సేవలను సులభంగా పొందలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి.కిరణ్మయి,వ్యవసాయ విస్తరణ అధికారులు ఎం. రాజశేఖర్,ఎస్. కనకరాజు,సర్పంచులు,కృషి సఖిలు,రైతులు పాల్గొన్నారు.

# 1, 2, 3, 4.. రోజుకు ఎన్ని గుడ్లు తింటేే గుండెకు మంచిది? డాక్టర్లు చెప్తున్న అసలు నిజం ఇదే

తెలంగాణ పత్రిక ప్రతినిధి

పోషకాల గనిగా పిలిచే కోడిగుడ్డు మన రోజువారీ ఆహారంలో ఒక ముఖ్య భాగం. ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా లభించే గుడ్లు ఆరోగ్యాన్ని పెంచడంలో ఎంతో సహాయపడతాయి. అయితే గుడ్డులోని పసుపుసొన వల్ల కొలెస్ట్రాల్ పెరుగుతుందని, అది గుండె జబ్బులకు దారితీస్తుందని చాలామంది భావిస్తుంటారు. ఈ క్రమంలో అసలు రోజుకు ఎన్ని గుడ్లు తినడం గుండెకు సురక్షితం అనే విషయంపై ప్రముఖ గుండె నిపుణులు స్పష్టత ఇచ్చారుసాధారణ ఆరోగ్యవంతమైన వ్యక్తి రోజుకు ఒక పూర్తి కోడిగుడ్డును ఎటువంటి డౌట్స్ లేకుండా తినొచ్చని గుండె నిపుణులు వెల్లడిస్తున్నారు. గుడ్డు పసుపుసొనలో కొలెస్ట్రాల్ ఉన్నప్పటికీ, మనం తినే ఆహార కొలెస్ట్రాల్ నేరుగా రక్తంలో చెడు కొలెస్ట్రాల్‌గా మారదని పలు పరిశోధనలు నిరూపించాయి. గుడ్డులో ఉండే పోషకాలు, మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడంలో, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయిటైప్-2 షుగర్ వ్యాధి, అధిక కొలెస్ట్రాల్ లేదా ఇప్పటికే గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వారు కాస్త జాగ్రత్తగా ఉండాలని వైద్యులు



హెచ్చరిస్తున్నారు. అలాంటి వారు వారానికి 3 నుండి 4 పూర్తి గుడ్లు మాత్రమే తీసుకోవడం లేదా కేవలం తెల్లసొనను మాత్రమే తినడం మంచిది. గుడ్డు తెల్లసొనలో కొలెస్ట్రాల్ మరియు కొవ్వులు ఉండవు, కేవలం స్వచ్ఛమైన ప్రోటీన్ మాత్రమే లభిస్తుంది.మనం గుడ్డును ఎలా వండుకుని తింటున్నాం అనే దానిపైనే మన గుండె ఆరోగ్యం ఆధారపడి ఉంటుంది. ఎక్కువ నూనె, వెన్న లేదా చీజ్ ఉపయోగించి ఆమ్లెట్లు వేసుకోవడం, లేదా ప్రాసెస్ చేసిన మాంసంతో కలిపి తినడం వల్ల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ప్రమాదకరంగా పెరుగుతుంది. కాబట్టి గుడ్లను ఉడకబెట్టి తినడం లేదా అతి తక్కువ నూనెతో ఎగ్ బుర్జీ చేసుకుని తినడం అత్యంత సురక్షితమైన మార్గం.కండరాల బలం కోసం, వ్యాయామం చేసేవారు లేదా బాడీబిల్డర్లు రోజుకు 2 నుండి 3 కంటే ఎక్కువ గుడ్లు తినాల్సి వస్తే, వారు పసుపుసొనను పక్కన పెట్టి కేవలం తెల్లసొనను మాత్రమే తీసుకోవడం ఉత్తమం. దీనివల్ల శరీరానికి కావలసిన అధిక ప్రోటీన్ లభించడమే కాకుండా అదనపు కొవ్వు లేదా కొలెస్ట్రాల్ చేరే ప్రమాదం తగ్గుతుంది.గుడ్డు అనేది గుండెకు శత్రువు కాదని, సరైన మోతాదులో, సరైన పద్ధతిలో తింటే అది ఒక అద్భుతమైన ఆరోగ్య వర్ధని అని కార్డియాలజిస్టులు చెబుతున్నారు. ఏదేమైనా.. తీవ్రమైన గుండె సమస్యలు లేదా శారీరక వ్యాయామం లేనివారు తమ ఆహారంలో గుడ్లను చేర్చుకునే ముందు వ్యక్తిగత వైద్యుల సలహా తీసుకోవడం మంచిది

## కిడ్నీలను నిశ్శబ్దంగా దెబ్బతీస్తున్న 5 అలవాట్లు.. శరీరం ముందుగా చెప్పే సంకేతాలు ఇవే!

తెలంగాణ పత్రిక ప్రతినిధి



గుండె ఆరోగ్యం గురించి చాలా మంది ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారు. కానీ శరీరంలోని మరో కీలక అవయవమైన మూత్రపిండాల (కిడ్నీలు) ఆరోగ్యాన్ని మాత్రం తరచూ నిర్లక్ష్యం చేస్తుంటారు. రోజుకు 24 గంటలూ నిరంతరాయంగా పనిచేసే కిడ్నీలు రక్తంలోని మలినాలను వడపోసి మూత్రం ద్వారా బయటకు పంపడం, శరీరంలోని అదనపు నీటిని తొలగించడం, రక్తపోటును నియంత్రించడం, ఎలక్ట్రోలైట్ సమతుల్యతను కాపాడడం, ఎర్ర రక్తకణాల ఉత్పత్తికి అవసరమైన హార్మోన్లను ప్రభావితం చేయడం వంటి కీలక బాధ్యతలను నిర్వహిస్తాయి గుండె ఆరోగ్యం గురించి చాలా మంది ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారు. కానీ శరీరంలోని మరో కీలక అవయవమైన మూత్రపిండాల (కిడ్నీలు) ఆరోగ్యాన్ని మాత్రం తరచూ నిర్లక్ష్యం చేస్తుంటారు. రోజుకు 24 గంటలూ నిరంతరాయంగా పనిచేసే కిడ్నీలు రక్తంలోని మలినాలను వడపోసి మూత్రం ద్వారా బయటకు పంపడం, శరీరంలోని అదనపు నీటిని తొలగించడం, రక్తపోటును నియంత్రించడం, ఎలక్ట్రోలైట్ సమతుల్యతను కాపాడడం, ఎర్ర రక్తకణాల ఉత్పత్తికి అవసరమైన హార్మోన్లను ప్రభావితం చేయడం వంటి కీలక బాధ్యతలను నిర్వహిస్తాయి. కిడ్నీలు దెబ్బతిన్న తర్వాత లక్షణాలు ఆలస్యంగా కనిపించే అవకాశం ఉండటంతో, ముందస్తు జాగ్రత్తలే ఉత్తమ రక్షణ అని వైద్యులు చెబుతున్నారు. కిడ్నీల ఆరోగ్యానికి సరిపడా నీరు తాగడం అత్యంత ముఖ్యమైన అలవాటు. నీరు శరీరంలోని వ్యర్థాలు, విషపదార్థాలను మూత్రం ద్వారా బయటకు పంపడంలో సహాయపడుతుంది. సాధారణంగా రోజుకు 8 -- 12 గ్లాసుల నీరు తాగాలని వైద్యులు సూచిస్తున్నారు. అయితే ఈ పరిమాణం వాతావరణం, శారీరక శ్రమ, వయస్సు, ఆరోగ్య పరిస్థితిని బట్టి మారవచ్చు. మూత్రం లేత పసుపు రంగులో ఉండటం సాధారణంగా తగినంత హైడ్రేషన్‌కు సంకేతంగా పరిగణించాలి.

## ధూమపానం మద్యపానం ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం



తెలంగాణ పత్రిక ప్రతినిధి

ధూమపానం మరియు మద్యపానం రెండూ మానవ ఆరోగ్యానికి తీవ్రమైన హాని కలిగించే ప్రమాదకరమైన అలవాట్లు. వైద్య నిపుణుడు సాయి తేజ లక్కమనేని అందిస్తున్న సమాచారం ప్రకారం ఈ రెండింటి ప్రాధాన్యత మరియు ప్రభావాలను పరిశీలిస్తే విభిన్నమైన ఆరోగ్య సమస్యలు వెలుగులోకి వస్తాయి. పొగతాగడం వల్ల శ్వాసకోశ వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింటుంది. ఊపిరితిత్తుల క్యాన్సర్, గుండె సంబంధిత రోగాలు మరియు రక్తనాళాల సమస్యలు పెరిగే అవకాశం ఉంది. పొగ తాగే వ్యక్తులే కాకుండా వారి పక్కన ఉండే వారు కూడా ఆ పొగను పీల్చడం వల్ల అనారోగ్యానికి గురవుతారు. మరొకవైపు మద్యపానం కాలేయాన్ని నాశనం చేస్తుంది. ఇది కాలేయ క్షీణతకు దారితీయడమే కాకుండా మానసిక స్థితిని దెబ్బతీస్తుంది. నాడీ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపి నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని తగ్గిస్తుంది. ఈ రెండింటిలో ఏది ఎక్కువ ప్రమాదకరం అని పరిశీలిస్తే రెండూ ప్రాణాంతకమే అని స్పష్టమవుతుంది. పొగతాగడం శరీరంలోని అవయవాలను నిలకడగా దెబ్బతీస్తే, మద్యపానం శారీరక రోగాలతో పాటు సామాజిక మరియు మానసిక ప్రశాంతతను దూరం చేస్తుంది. కాబట్టి ఆరోగ్యకరమైన జీవితం కోసం ఈ రెండింటికి దూరంగా ఉండటమే శ్రేయస్కరం.

# సీఎం అమెరికా పర్యటనను రద్దు రాజకీయ కక్షే..!

తెలంగాణ యువత భవిష్యత్తు, రాష్ట్ర అభివృద్ధితో ముడిపడిన అంశాలపై రాజకీయాలు చేయడం కేంద్ర ప్రభుత్వానికి తగదని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి జ్ఞాన,నైపుణ్య,విద్యా, పరిశోధన,సాంకేతికత,ఆవిష్కరణల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రయత్నాలకు కేంద్రం నుంచి అడ్డంకులు ఎదురవుతున్నాయనే భావన కలగడం బాధాకరమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనను రద్దు చేయడంపై శనివారం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన అమెరికా పర్యటన వ్యక్తిగత పర్యటన కాదని,తెలంగాణకు విద్య,నైపుణ్యాభివృద్ధి,పరిశోధన, సాంకేతిక పరిజ్ఞానం,పెట్టుబడులు, ఉపాధి అవకాశాలను తీసుకురావాలనే లక్ష్యంతో చేపట్టిన అధికారిక పర్యటన అని స్పష్టం చేశారు.ప్రపంచ ప్రఖ్యాత విద్యా, నైపుణ్య,పరిశోధనా సంస్థలను హైదరాబాద్‌కు తీసుకురావడం, అంతర్జాతీయ సంస్థలతో భాగస్వామ్యాలను పెంచడం, తెలంగాణ యువతకు ప్రపంచస్థాయి అవకాశాలు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని,అలాంటి లక్ష్యంతో చేపట్టిన పర్యటనకు రాజకీయ కారణాలతో అనుమతి నిరాకరించారనే భావన ప్రజల్లో కలగడం ప్రజాస్వామ్య వ్యవస్థకు మంచిది కాదు అని మంత్రి అన్నారు. యువత భవిష్యత్తే ప్రాధాన్యం రాష్ట్ర ప్రయోజనాలు,యువత భవిష్యత్తు కంటే రాజకీయ విభేదాలకే ప్రాధాన్యం ఇవ్వడం కేంద్రం పునరాలోచించాల్సిన విషయమని మంత్రి పేర్కొన్నారు. కేంద్రం--రాష్ట్రాల మధ్య రాజకీయ భేదాలు ఉండవచ్చని,అయితే రాష్ట్ర అభివృద్ధి,యువత భవిష్యత్తు విషయంలో రాజకీయాలకు అతీతంగా సహకార ధోరణితో ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు.రాజకీయ కక్షలు ఉంటే రాజకీయ వేదికపై ఎదుర్కోవాలి.యువత భవిష్యత్తును,తెలంగాణ అభివృద్ధిని రాజకీయాలకు బలిచేయకూడదు" అని మంత్రి అడ్లూరి స్పష్టం చేశారు. విద్యలో హైదరాబాద్ ఒక గొప్ప హబ్ హైదరాబాద్‌కు ఇప్పటికే ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం,జేఎన్‌టీయూ,ఐఐటీ హైదరాబాద్,ఐఎస్‌బీ,ఐఐఐటీ, నల్సార్ వంటి ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థలు ఉన్నాయని మంత్రి గుర్తుచేశారు. ఈ విద్యా విధానాన్ని ప్రపంచస్థాయికి తీసుకెళ్లేందుకు అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలు, నైపుణ్యాభివృద్ధి సంస్థలు,సాంకేతిక సంస్థలను హైదరాబాద్‌కు ఆకర్షించాల్సిన అవసరం ఉందన్నారు. హైదరాబాద్‌లో ఉన్న విద్యా,మానవ వనరుల సామర్థ్యాన్ని ప్రపంచంతో అనుసంధానం చేయాలి. ప్రపంచస్థాయి సంస్థలు నగరానికి వస్తే విద్యార్థులకు నాణ్యమైన విద్య,పరిశోధకులకు కొత్త అవకాశాలు,యువతకు అధిక నైపుణ్యాలు,ఉద్యోగార్థులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి" అని మంత్రి అడ్లూరి అన్నారు. విద్య నుంచి పెట్టుబడుల వరకు..విస్తృత ప్రయోజనాలు ముఖ్యమంత్రి అమెరికా పర్యటన ద్వారా విద్య,నైపుణ్యాభివృద్ధి, పరిశోధన,కృత్రిమ మేధ, సాంకేతికత,ఆవిష్కరణలు,పెట్టుబడులు,ఉపాధి అవకాశాలపై చర్చలు జరగాల్సి ఉందని మంత్రి తెలిపారు. తెలంగాణలోని విద్యార్థులు, యువతకు ప్రపంచస్థాయి అవకాశాలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి జ్ఞాన-విద్య-నైపుణ్య -ఆవిష్కరణల కేంద్రంగా తీర్చిదిద్దే ప్రయత్నాన్ని కేవలం రాజకీయ కోణంలో చూడటం సంకుచిత దృక్పథమని మంత్రి అడ్లూరి విమర్శించారు.

**విదేశీ పర్యటనలకు స్పష్టమైన ప్రమాణాలు ఉండాలి**

ముఖ్యమంత్రి,రాష్ట్ర మంత్రులు చేపట్టే విదేశీ పర్యటనలకు అనుమతుల విషయంలో పారదర్శకమైన,స్పష్టమైన ప్రమాణాలు ఉండాలని మంత్రి అన్నారు.రాజకీయ విచక్షణకు తావులేని విధంగా వ్యవస్థ పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.ఒకవైపు భారత్‌ను ప్రపంచ ఆర్థిక,జ్ఞాన కేంద్రంగా తీర్చిదిద్దాలని చెబుతూ..మరోవైపు రాష్ట్రాలు అంతర్జాతీయ పెట్టుబడులు,విద్యా సంస్థలు, పరిశోధనా కేంద్రాలను ఆకర్షించే ప్రయత్నాలు చేస్తుంటే వాటిని నిరుత్సాహపరచడం విరుద్ధ విధానం అని మంత్రి అడ్లూరి పేర్కొన్నారు.

**తెలంగాణ అభివృద్ధి అంటే దేశ అభివృద్ధే**

తెలంగాణ అభివృద్ధి అంటే భారతదేశ అభివృద్ధేనని మంత్రి అన్నారు. హైదరాబాద్ ఎదుగుదల అంటే దేశ ఆర్థిక,జ్ఞాన,నైపుణ్య సామర్థ్యం మరింత పెరగడమేనని పేర్కొన్నారు.తెలంగాణ ప్రభుత్వం ప్రపంచస్థాయి సంస్థలను హైదరాబాద్‌కు తీసుకురావడానికి చేస్తున్న ప్రయత్నాలను కేంద్రం ప్రోత్సహించాలే తప్ప నిరుత్సాహపరచకూడదన్నారు. "ప్రపంచంతో పోటీ పడే యువతను తయారు చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని,తెలంగాణ యువతకు ప్రపంచస్థాయి విద్య,నైపుణ్యాలు, పరిశోధన,ఉద్యోగ అవకాశాలు అందేలా ప్రతి అవకాశాన్ని వినియోగించుకుంటాం" అని మంత్రి తెలిపారు.

**యువత కోసం రాజకీయాలకు అతీతంగా సహకరించాలి**

రాష్ట్ర అభివృద్ధి,యువత భవిష్యత్తు విషయంలో కేంద్రం- రాష్ట్రాలు పరస్పర సహకారంతో పనిచేయాలని మంత్రి కోరారు. "తెలంగాణను ప్రపంచస్థాయి జ్ఞాన-విద్య-నైపుణ్య-ఆవిష్కరణల కేంద్రంగా తీర్చిదిద్దే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయత్నాలకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం,రాష్ట్ర యువత సంపూర్ణంగా అండగా నిలుస్తారన్నారు. రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వాలి.తెలంగాణ యువత భవిష్యత్తుకు అడ్డంకులు కాకుండా అవకాశాలు కల్పించాలి" అని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు.

# కోడికి కూడా హార్ట్ బ్రేక్ అవుతుందా.. తోడు కోల్పోయినప్పుడు అవి చేసే పనులు తెలిస్తే నోరెళ్లబెడతారు

తెలంగాణ పత్రిక ప్రతినిధి

మనిషిలాగే కోడి కూడా డిప్రెషన్‌లోకి వెళ్తుందంటే నమ్ముతారా? కుక్కలు, పిల్లుల మాదిరిగానే తమకంటూ ఒక తోడు, సమాజం కోరుకునే కోళ్లను ఒంటరితనం ఎంతలా కుంగదీస్తుందో తెలిస్తే ఆశ్చర్యపోవాల్సిందే. ప్రపంచవ్యాప్తంగా పెంపుడు జీవులుగా మారుతున్న కోళ్ల భావోద్వేగాలపై శాస్త్రవేత్తలు చెబుతున్న ఆసక్తికర నిజాలు ఇవే..ప్రపంచవ్యాప్తంగా దాదాపు 1900 కోట్లకు పైగా కోళ్లు ఉన్నాయి. ఒకప్పుడు వీటిని కేవలం మాంసం, గుడ్ల కోసమే పెంచేవారు. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. అమెరికా వంటి దేశాల్లో కుక్కలు, పిల్లుల మాదిరిగానే కోళ్లను కూడా ముద్దుగా పెంచుకుంటున్నారు. అయితే పెరట్లో పెంచే కోళ్లలో కొన్ని చనిపోయి, చివరకు ఒకటే కోడి మిగిలితే అది తీవ్రమైన ఒంటరితనానికి, మానసిక ఒత్తిడికి గురవుతుందని పరిశోధనలు చెబుతున్నాయి. నిజానికి కోళ్లు సాధారణ పక్షులు కావు, అవి గుంపుగా కలిసి బతికే జీవులు. కోళ్లు తోటి పక్షులనే కాకుండా దాదాపు 100 మంది మనుషుల ముఖాలను కూడా గుర్తుంచుకోగలవు. కోడి ముక్కు చివర చాలా



సున్నితమైన నరాలు ఉంటాయి. వస్తువులను తాకడం, రుచి చూడడం, పరిసరాలను తెలుసుకోవడం అంతా ముక్కుతోనే చేస్తాయి. నేలలో ఆహారాన్ని వెతకడం, ఒంటిపై మట్టి చల్లుకోవడం వంటి మంచి అలవాట్లను తోటి కోళ్లను చూసే నేర్చుకుంటాయి. తోడు లేకపోతే కోళ్లు నైరాశ్యంలోకి వెళ్లిపోతాయి. తీవ్రమైన ఒత్తిడి వల్ల తమ ఈకలను తామే పీక్కోవడం ప్రారంభిస్తాయికోడి ఒంటరిగా బాధపడుతుందని గుర్తించడం ఎలా తోటి కోళ్లు దూరమైనప్పుడు వాటి ప్రవర్తనలో స్పష్టమైన మార్పులు వస్తాయిఆగకుండా అరవడం: తప్పిపోయిన తోడు కోసం గట్టిగా, దీనంగా అరవడం.కదలకుండా కూర్చోవడం: ఎలాంటి ఉత్సాహం లేకుండా ఒకే దగ్గర స్తబ్దుగా ఉండిపోవడం. గుడ్లు పెట్టడం ఆగిపోవడం: ఒత్తిడి పెరగడం వల్ల గుడ్ల ఉత్పత్తి పూర్తిగా నిలిచిపోవడం. తిండి మానేయడం: తిండి, నీళ్లు తీసుకోకపోవడం వల్ల బరువు తగ్గి నీరసించిపోవడం. పరిష్కారం ఏమిటి ఒంటరిగా మిగిలిన కోడి ఆరోగ్యాన్ని కాపాడాలంటే దానికి వెంటనే తోడును తీసుకురావాలి. అయితే కొత్త కోళ్లను కలిపేటప్పుడు కొన్ని జాగ్రత్తలు పాటించాలి. ఒక్కదాన్నే తేకూడదు: కొత్తగా తెచ్చేటప్పుడు ఒక్క కోడిని కాకుండా కనీసం రెండు లేదా మూడు కోళ్లను జంటగా తేవాలి. దీనివల్ల పాత కోడి కొత్తవాటిపై దాడి చేసే అవకాశం తగ్గుతుంది. కొన్ని రోజులు విడిగా ఉంచాలి: కొత్త పక్షులకు ఏవైనా రోగాలు ఉన్నాయేమో చూసేందుకు కొద్ది రోజులు వేరే గూటిలో ఉంచాలి. రెండూ ఒకదానినొకటి చూసుకునేలా పక్కపక్కనే ఉంచితే, కొద్ది రోజుల్లో అలవాటు పడతాయి. కాగా కోళ్లకు కూడా భావాలు, సమాజం ఉంటాయని గుర్తించి, అవి ఒంటరిగా మిగిలినప్పుడు సరైన తోడును ఏర్పాటు చేయడం ఎంతో అవసరం.

# చిలుక జోస్యం వెనుక చీకటి నిజాలు.. ఈ చట్టం గురించి తప్పక తెలుసుకోండి.!

తెలంగాణ పత్రిక ప్రతినిధి

ఆకాశంలో రెక్కలు విప్పి స్వేచ్ఛగా ఎగరాల్సిన చిలుక.. నాలుగు చువ్వల పంజరంలో బందీగా మారి మన భవితవ్యాన్ని చెప్పడమేమిటి? సంస్కృతి పేరుతో అలవాటైన చిలుక జోస్యం వెనుక ఉన్న అసలు చీకటి కోణం గురించి చాలా మందికి తెలియదు. మన అదృష్టాన్ని తెలుసుకునే ప్రయత్నంలో ఒక జీవి స్వేచ్ఛను హరిస్తున్న ఈ దందాపై చట్టం ఉక్కుపాదం మోపుతోంది.దేవాలయాల ముంగిట, జాతరల్లో, రహదారుల పక్కన పంజరంలో చిలుకతో జోస్యం చెప్పడం మనం చూస్తూనే ఉంటాం. పూర్వీకుల నుంచి వస్తున్న ఆచారంగా భావించే ఈ చిలుక జోస్యం వెనుక మూగజీవుల వేదనతో పాటు తీవ్రమైన చట్టపరమైన నేరం దాగి ఉందని చాలామందికి తెలియదు. భారతదేశంలో రోజ్ రింగ్డ్ పారాకీట్, అలెగ్జాండ్రైన్ పారాకీట్ వంటి స్థానిక చిలుక జాతులను పట్టుకోవడం, పంజరాల్లో బంధించడం, వ్యాపారం చేయడం లేదా భవిష్యవాణి కోసం వాడటం వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972 ప్రకారం పూర్తిగా నిషేధం. 2022 చట్ట సవరణ అనంతరం ఈ జాతులను షెడ్యూల్ ×× పరిధిలోకి



తెచ్చి రక్షణను మరింత కఠినతరం చేశారు. భవిష్యత్తు చెప్పే చిలుకల జీవితం అంధకారం అడవుల్లో స్వేచ్ఛగా, గుంపులుగా తిరిగే చిలుకలను వేటాడి పట్టుకోవడం నుంచే వాటి నరకం మొదలవుతుంది. అవి ఎగిరిపోకుండా ఉండేందుకు రెక్కల ఈకలను క్రూరంగా కత్తిరిస్తారు. చిన్న పంజరాల్లో బంధించి, ఆకలితో మాడ్చి భవిష్యవాణి కార్డులు తీసేలా శిక్షణ ఇస్తారు. ఈ క్రమంలో తీవ్రమైన ఒత్తిడికి గురై అనేక పక్షులు అనారోగ్యంతో మృత్యువాత పడుతున్నాయి. జంతు సంరక్షణ సంస్థల ఫిర్యాదులతో ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, తమిళనాడు సహా పలు రాష్ట్రాల్లో అటవీ శాఖ అధికారులు వందలాది చిలుకలను రక్షించి జ్యోతిష్యులపై కేసులు నమోదు చేశారు. ఉల్లంఘిస్తే తప్పని కఠిన శిక్షలు వన్యప్రాణి సంరక్షణ చట్టంలోని సెక్షన్లు 9, 39, 51 అలాగే జంతువులపై క్రూరత్వ నివారణ చట్టం 1960 కింద కేసులు నమోదు చేస్తారు. చిలుకలను బంధించినా, జోస్యానికి వాడినా 3 సంవత్సరాల వరకు జైలు శిక్ష లేదా రూ. 1,00,000 వరకు జరిమానా లేదా రెండూ విధించవచ్చు. పునరావృత నేరాలకు మరింత కఠినమైన శిక్షలు ఉంటాయి.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143